18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 22 ఫిబ్రవరి 2025 | పేజీలు 19

అధికారులు నోటీసులు ఇచ్చినా ఆగని భూమి క్రయవిక్రయాలు

ఇది ఎమ్మెల్యే పేరు చెప్పి తెలుగు తమ్ముళ్ల ఆగడాలు

# 117లో భూ మాయ!!

- అనధికారిక వెంచర్లతో రూ.కోట్లల్లో నష్టపోతున్న ప్రభుత్వం
- పంచాయతీ, అహుడా నిబంధనలకు తిలోదకాలు
- పేద, మధ్యతరగతి ప్రజలు నష్టపోకుండా చర్యలే తరువాయి



ఆ నియోజకవర్గ పరిధిలో ఎక్కడ అనధికారిక వెంచర్ ఏర్పాటు అయినా ఆ ప్రదేశంలో తక్షణం వాలిపోతూ అంతా మేము చూసుకుంటాము, అధికారులు ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోవాల్సిన పనిలేదని, చర్యలు తీసుకునేందుకు ఎవరొచ్చినా మేము చూసుకుంటామంటూ మిగతా 3లో



ప్రభుత్వ అనుమతులు లేని ఆ అనధికారిక వెంచర్ ను ప్లాట్లుగా విభజించి భూమి అమ్మకాలు ఇలా

"మాకు ఇవ్వాల్సింది ఇస్తే చాలు. ప్రభుత్వం ఎలా పోతే ఏంటి. భూమి అమ్మేవారు బాగుంటారు. భూమి కొనుగోలు చేసే వారు కూడా ఎప్పుడో ఒకసారి బాగుంటారు". అహుడా అనీ పంచాయతీ అనుమతిని ఆ నిబంధనలన్నీ పాటించు కుంటూ పోతే ప్రభుత్వానికి లాభం మాకేంటి మిగిలేది. ఎన్నికల సమయంలో అభ్యర్థి శ్రావణి గెలుపు కోసం కష్టపడ్డాము. ఇప్పుడు ఆమాత్రం అయినా సంపాదించు కోకపోతే ఎలా అంటూ నమ్మకంగా ఉండాల్సిన కూటమి ప్రభుత్వానికి గూటం దించేలా తయారయ్యారట కొందరు తెలుగు తమ్ముళ్లు.

అనంతపురం(బుక్కరాయసముద్రం), మేజర్ న్యూస్:




## భయం లేకుండా ఫోన్ పే వసూళ్లు

- ప్రతి పనికినో ముల్లాజ్ డబ్బు ఇవ్వాల్సిందే
- ఉన్నతాధికారులు నిఘాసంస్థలన్నా డోంట్ కేర్

ఉన్నతాధికారులన్నా, దర్యాప్తు నిఘా సంస్థలన్నా భయం లేదు.. తప్పు చేస్తే శిక్ష పడుతుందన్న ఇసుమంతైనా ఆలోచన అసలు లేదు. డబ్బే పరమావధి. డబ్బు కోసం ఏమైనా చేస్తాడు. ఆయన పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లుగా ప్రతి పనికి నోముల్లాజ్ డబ్బు ఇవ్వాల్సిందే అనేంత స్థాయిలో ఆ ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డంపెట్టి అవినీతిలో జిల్ జిల్ జిల్‌గా ఆ ఈవోఆర్డి జిలాన్ అలా అలా వక్ర పనులు, అవినీతి, అక్రమాస్తులతో ఎదిగిపోతున్నాడని అత్యంత విశ్వసనీయ ఉద్యోగ వర్గాల సమాచారం. ఇదే విషయంపై గతంలోనే 'మేజర్ న్యూస్' జనవరి 8న వసూల్ రాజా మాకొద్దు బాబోయ్ అంటూ ఓ కథనాన్ని, జనవరి 21న అధికారే అవినీతి జలగ అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము.




# అవినీతి జిల్ జిల్ జిలాన్!

- డబ్బే పరమావధి ఎవరిని వదలడు
- ఇది పుట్లూరు ఈవోఆర్డి వ్యవహార శైలి



03

పుట్లూరు, మేజర్ న్యూస్

04

## చీరలమ్మో చీరలు..

- విద్యుత్ శాఖలో ఉద్యోగుల వ్యాపారాలు...
- విధులకు డుమ్మా.. సొంత బిజినెస్‌ల పైనే శ్రద్ధ...
- కిందిస్థాయి సిబ్బంది 12 గంటలు పని చేయాలని హుకుం...
- తాను మాత్రం విధులకు హాజరుకాని వైనం...
- ఇది రాయదుర్గం ఏపీఓ అరుణిమ వ్యవహారం...

## ఇసుక బకాసురుడిని కాపు కాస్తున్నదెవ్వరు..?

- ఎస్టి కానిస్టేబుల్ వెనుక షాడో వ్యవహారం..!!
- చర్యలు తీసుకోకుండా చడి చప్పుడు కానివ్వకుండా...
- జిల్లాలో తీవ్ర దుమారం రేపుతున్న వైనం

జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి కూతవేటు దూరంలో ఉన్న బుక్కపట్నానికి వెళ్లే ప్రధాన రహదారిలో వంతెన తక్కువగా ఎత్తు ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే చెరువు మరువనీరు పారితే బుక్కపట్నం నుండి పుట్టపర్తి కేంద్రానికి లేదా ముదిగుబ్బ వెళ్లాలంటే మరవ నీరు ప్రవహిస్తే రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. నల్లనమ్మ ఆలయ సమీపంలోని ఈ వంతెన చాలా తక్కువ ఎత్తులో ఉండడం, జాతీయ రహదారి ఎత్తు పెరగడం అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.

బుక్కపట్నం మేజర్ న్యూస్



గతంలో జలదిగ్బంధంలో బుక్కపట్నం

వైసీపీ హయాంలో వంతెన ఎత్తు పెంచాలని జనసేన నాయకుల ధర్నా

# వంతెన ఎత్తు పెంచండి..

"ఏళ్ల తరబడిగా ఇక్కడ నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని బుక్కపట్నం వాసులు కోరుతున్నప్పటికీ కాలం గడిచిపోతోంది తప్ప ప్రజాప్రతినిధులు, అధికారులకు కనికరం కలగడం లేదు.





### నాడు జనసేన ధర్నా.. నేడు అధికారంలో..

రెండేళ్ల కిందట చెరువు మరువ ఉద్రుతంగా ప్రవహించడంతో ముదిగుబ్బ నుంచి బుక్కపట్నంలోకి వచ్చే వాహనాలు, పుట్టపర్తి నుంచి బుక్కపట్నంలోకి వచ్చే వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. ఆ సమయంలో నాటి ప్రభుత్వ తీరుని ఎండగడుతూ జనసేన ఆధ్వర్యంలో నాయకులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. బుక్కపట్నం వాసుల సమస్య మాత్రమే కాకుండా ఎంతో మంది ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారినందున నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని గళం వినిపించారు. మిగతా 2లో

## ఘనంగా అనఘాష్టమి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో శుక్రవారం అనఘాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దత్తాత్రేయ ఎడు, అనఘాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి వివిధ పుష్పాలతో అలంకరించారు. ప్రధాన కళశాలతో అష్ట సిద్ధులకు కళశాలు ఏర్పాటు చేసి ఆవాహన పూజలు చేప ట్టారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అనఘా వ్రతంను ఆచరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు

## సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్న

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్తి మండలంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీ యమని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ బ్రోజర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా గాయకుడు లెనిన్ తన మాట పాట ద్వారా లక్షలాదిమంది విద్యార్థులకు చేయూతని అందించారు. ప్రజా కళాకారుడు ఎస్కే లెనిన్ బాబు తన తల్లిదండ్రుల జ్ఞాపకంగా సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి, నాలుగు సంవత్సరాలుగా కుందుర్పి మండల వ్యాప్తంగా పర్యావరణ, పరిరక్షణకై వేలాది మొక్కలు నాటి, సంరక్షిస్తూ కుందుర్పి మండలంలో సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను, విలువల బడుల్లో విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి తీసుకుంటున్న శ్రద్ధను అభినందించారు. విద్యార్థులను మంచి మార్గంలో నడిపిస్తున్న విలువలబడులను కొద్ది రోజుల్లో అనంతపురం పట్టణం, రాయదుర్గం నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేస్తున్నామని లెనిన్ బాబు కలెక్టర్ గారికి తెలియచేసి, తనకు స్ఫూర్తినిచ్చిన తన మాతృమూర్తి ఎస్కే లక్ష్మీ దేవమ్మ ఆరవవర్ధంతి సందర్భంగా సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ బ్రోచరును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విలువల బడులకు చేయూతనిస్తున్న మీనాక్షమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు రవికాంత్ రమణ, ఏజిఎస్ రెడ్డి ఫౌం డేషన్ అధ్యక్షురాలు ఏజీ ప్రమీలమ్మ, సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. అదేవిధంగా కుందుర్పి మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న విలువల బడుల్లో ఎస్కే లక్ష్మీ దేవమ్మ ఆరవ వర్ధం తి నిర్వహించి లక్ష్మీదేవమ్మకు నివాళులర్పించారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మాతృభాష ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రఘువీరా చారిటబుల్ ట్రస్ట్ ముఖ్యులు టి.రాజు, జగదీష్, ఉమాదేవి, మీన, ఆయా గ్రామాల విలువలబడుల ఉపాధ్యాయులు దిలీప్, అనిత, నాగరాజు, సౌమ్య, మల్లికార్జున, మర్రిస్వామి, లీలావతి, కావ్య, ఆశాలక్ష్మి, గిరిప్రసాద్, రఘు, మంజునాథ్, లక్ష్మి, శ్రీలత, చాందిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

### ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



కుందుర్పి, మేజర్ న్యూస్ : నేటి కంప్యూటర్ సమాజంలో సైబర్ నేరగాళ్ల తో పల్లె నుండి పట్టణాల వరకు అనేక మంది ప్రజలు మోసపోతున్నారని సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరగాళ్లపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వీడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.



# వంతెన ఎత్తు పెంచండి

▸▸ మొదటి పేజీ తరువాయి

### వర్షాకాలం వచ్చేలోపు వంతెన నిర్మించాలి



ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమైనందున వీలైనంత త్వరగా వంతెన నిర్మాణ పనులు చేపట్టి వర్షాకాలం వచ్చేలోపు పనులు పూర్తి చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ఏళ్ల తరబడిగా వంతెన తక్కువ ఎత్తులో ఉండడంతో బుక్క పట్నం చెరువు మరువ పారిన ప్రతిసారీ ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఈ వంతెన నిర్మాణంపై దృష్టి సారించాలి.

**- బ్యాళ్ల అంజి,** సిపిఎం నాయకులు

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు, ఎనిమిది నెలలు కావస్తున్నా ఈ వంతెన నిర్మాణానికి సంబంధించి నాడు ధర్నా చేసిన జనసేన నాయకులుగానీ కూటమిలో ఉన్న టిడిపి,బిజెపి నాయకులు గానీ ఏమాత్రం పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటున్న కూటమి ప్రభుత్వ నేతలు ఇప్పటికైనా నూతన వంతెన నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

### గతంలో జలదిగ్బంధంలో ఉన్నాం



బుక్కపట్నం చెరువు మరువ ఉధృతంగా ప్రవహిస్తే నల్లనమ్మ గుడి దగ్గర ఉన్న వంతెన ఎత్తు తక్కువగా ఉండడంతో చెరువు నీరు అధికంగా ప్రవహిస్తే రాకపోకలకు అంతరాయం ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో బుక్కపట్నం మండల కేంద్రం నుండి ఎటువైపు పోలేక చాలా ఇబ్బందులు పడ్డాం. కూటమి ప్రభుత్వంలోనైనా పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి ప్రత్యేక చొరవ చూపించి బుక్కపట్నం లో నూతన వంతెన నిర్మించాలని జనసేన నాయకుల తరపున కోరుతున్నాం

**గణేష్** జనసేన నాయకుడు

## లో స్ట్రెస్... గివ్ యువర్ బెస్ట్...

### విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వీడియో సందేశం...

### అద్భుత కలలుకని అత్యద్భుతాలు సాధించాలని పిలుపు...



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : విద్యార్థుల భవిష్యత్తు పట్ల అమితమైన ఆసక్తి చూపే జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పరీక్షల సమయంలో విద్యార్థులకు వీడియో ద్వారా చక్కటి సందేశాన్ని అందించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ముందస్తు ప్రణాళికతో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. 1:57 నిమిషాల నిడివి గల వీడియోలో పరీక్షల సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ విధంగా చదవాలి, ఆరోగ్యాన్ని ఎలా సంరక్షించుకోవాలి, పరీక్షలను ఏ విధంగా రాయాలి వంటి వాటి గురించి క్షుణ్ణంగా వివరించారు. ఏమాత్రం కంగారు పడకుండా.. ముందుగా తెలిసిన జవాబులకు సమాధానాలు రాసిన తర్వాత, మిగిలిన అన్ని ప్రశ్నలను అటెంప్ట్ చేయాలని, మంచి హ్యాండ్ రైటింగ్ కనబరచాలని సూచించారు. తేలికగా జీర్ణమయ్యే పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో పాటు శరీరాన్ని ఎప్పుడు హైడ్రేటుగా ఉంచుకోవాలన్నారు. లో స్ట్రెస్ గివ్ యువర్ బెస్ట్.. ఆల్ ది బెస్ట్ స్టూడెంట్స్ అంటూ జిల్లా కలెక్టర్ తన సందేశాన్ని ముగించారు.

## అంగరంగ వైభవంగా బుగ్గ రామలింగేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

### రెండవ రోజు గణపతి పూజ, ధ్వజారోహణ కార్యక్రమాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జెసి దంపతులు

### అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతు న్నాయి. బ్రహ్మోత్స వాల సందర్భంగా శుక్రవారం అర్చకులు శంకరయ్య శర్మ, గిరి స్వామి, నందు స్వామి శివపార్వతులకు అర్చనలు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పుష్పలంకరణలో దర్శనం కల్పించారు. అలాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గణపతి పూజ, ద్వజారోహణ మహోత్సవ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి, సతీమణి ఉమా రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ దంపతులను ఆలయ మర్యాదలతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన పూజల్లో వారు పాల్గొని శివపార్వతులను దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లు దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామాంజనేయులు, బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు చందు, పరిశే చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల వ్యాప్తంగా అన్ని విలువలు బడుల్లోనూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని శు క్రవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని విలువల బడిలో విలువలబడి ఉపాధ్యా యుడు దిగి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు టి రాజు, జగదీష్, ఉమాదేవితో పాటు వందలాది మంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతృభాష ప్రత్యేకత గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.

## విద్యుత్ శాఖ ఏవోగా రాజశేఖర్



అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం ఏవో గా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఆయన కార్పొరేట్ కార్యాలయానికి వెళ్ళగా తిరిగి ఆయనకు అనంతపురం విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం బాధ్యతలను స్వీకరించగా ఆయనకు విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కూడా ఆయన ఏవోగా ఇక్కడ విధులు నిర్వహించారు.

## గడువులోపు పి4 సర్వే పూర్తి చేయాలి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా పేదరికంలో దిగువున ఉన్న 20 శాతం కుటుంబాల ఆర్థిక పరిస్థితి అంచనా వేసేందుకు ప్రభుత్వం పి4 సర్వే చేపట్టిందని, నిర్దేశత గడువులోపు సర్వే పూర్తిచేయాలని ఏ ఎస్ ఓ హేమావతి సూచించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహిస్తున్న పి4 సర్వేను ఏ ఎస్ ఓ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ప్రతి కుటుంబం ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని వారి వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆమె తెలిపారు. పి4 సర్వే నిర్వహణలో అలసత్వం ప్రదర్శించవద్దని, గడువులోపు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని గుర్తు చేశారు. ఏ ఎస్ ఓ హేమావతి మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థిక పరిస్థితిని అంచనా వేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పి4 సర్వే తో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఎలాంటి ప్రభావము తలెత్తదని గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి పి4 సర్వే విధివిధానాలు కుటుంబ సభ్యులకు వివరించి వారి నుంచి పూర్తి ఆర్థిక సమాచారాన్ని సేకరించాలని ఏ ఎస్ ఓ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనీషా, ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

# 117లో భోమాయు!!

▸▸ **మొదటి పేజీ తరువాయి**

ఉచిత సలహాలిస్తూ ప్రభుత్వ ఖజానాకు పన్నుల రూపంలో చేరాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిసింది.

### ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే...

అనంతపురం నుంచి నార్పలకు పోయే ప్రధాన రహదారి మార్గమధ్యంలో ఉన్న కేకే అగ్రహారం రహదారికి అనుకుని కొన్ని ఎకరాల్లో ఓ లేఅవుట్ ఏర్పాటు చేశారు. ఈ లేఔట్ ప్రభుత్వ నియమ నిబంధనకు విరుద్ధంగా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేలా ఏర్పాటు అవుతుందని తెలిసింది. ఇష్టం వచ్చినట్లుగా నియోజకవర్గ పరిధిలో అనధికారిక వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తూ "వేసేయ్ అమ్మేయ్ అడిగేది ఎవరు" లాభాపేక్ష లక్ష్యంగా రియల్ వ్యాపారం జోరుగా సాగుతుందని



పంచాయతీ అధికారులు జారీ చేసిన హెచ్చరిక నోటీస్

తెలుస్తోంది. ఈ అనధికారిక వెంచర్ కు సంబంధించి ఇప్పటికే దెయ్యాలకుంటపల్లి గ్రామ పంచాయితీ అధికారులు ఆ సంబంధిత అనధికారిక వెంచర్ నిర్వాహకులకు ఇది అనధికారికం అంటూ తొలి హెచ్చరిక నోటీసులు కూడా జారీ చేశారని తెలిసింది. పంచాయతీ అధికారులు హెచ్చరిక నోటిసులు జారీచేసిన అనధికారిక వెంచర్ నిర్వాహకుల్లో ఇసుమంతైన భయం లేకపోగా ఇందులో ఆ నియోజకవర్గాని కి చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధికి కొందరు తెలుగు తమ్ముళ్లే వారిధిగా మామూళ్లు అందిస్తున్నామని అనధికారిక వెంచర్ నిర్వాహకులు బాహాటంగా ఆరోపిస్తూ ఉండడం విశేషం.. మరి ఈ విషయంపై ఆ నియోజకవర్గానికి చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధి ఏ మాత్రం స్పందిస్తారో లేచి చూడాలి.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాము

నేటి దినపత్రిక సూర్య చెబుతున్న సర్వే నంబర్ 117 లోని దెయ్యాలకుంటపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పడిన ఆ అనధికారిక వెంచర్ ను ఓసారి పరిశీలించి నిజమని తెలిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని అహూడా అధికారులు అంటున్నారు.

# అవినీతి జిల్ జిల్ జిలాన్ !



▸▸ **మొదటి పేజీ తరువాయి**

ఈ కథనాలపై స్థానిక ఉన్నతాధికారులు కాసింత దృష్టి పెట్టిన చర్యలు లేకపోవడంతో ఆ అధికారి అవినీతి తొండ ఊసరవెల్లి అయినట్లుగా అక్రమ సొమ్ము కోసం కక్కుర్తి పడుతూ మరింత లంచాలకు ద్వారాలు తెరిచాడట ఆ ఈవో ఆర్ డి. డైరెక్ట్ ఫోన్ పే ...ఉన్నతాధికారులు నిఘాసంస్థలన్న డోంట్ కేర్... ఈ అధికారి పైపైకి నిజాయితీపరుడిలగా నటిస్తూ డబ్బు ఇచ్చిన వారివి మాత్రమే పనులు చేస్తూ, ఇవ్వని వారిని సతాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడు అని తెలిసింది. ఆయన్ను ఎవరు ఏమి చేయలేరనే ధీమాతో ఆయన వద్దకు పనుల నిమిత్తం వచ్చే ప్రజల వద్ద నుండి నేరుగా ఫోన్ పేలు కూడా వేయించుకోవడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. ఆయన ఓ వ్యక్తి నుండి ఆ పనికి లంచంగా వేయించుకున్న ఫోన్ పేను ఈ కథనంలో పొందుపరుస్తున్నాము. ఈ అధికారి ఎంత అవినీతికి పాల్పడుతున్న పై అధికారులైన జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా ఐఏఎస్ అధికారులు , నిఘా సంస్థలు దృష్టి పెట్టకపోవడంతో మరింత అవినీతికి పాల్పడుతున్నాడని తెలిసింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఈ అవినీతి జిల్ జిల్ జిలాన్ పై విచారణకు ఆదేశించి సత్వరం చర్యలు తీసుకోవాలని పలువురు ఆ ప్రాంత ప్రజలు బాధితులు కోరుతున్నారు. మరింత సమాచారంతో మరో కథనంలో ఈ ఈవోఆర్డి అవినీతి డొంకను మేజర్ న్యూస్ కదిలించే ప్రయత్నం చేస్తుందని ఈ సందర్భంగా పాఠకులకు తెలియజేస్తున్నాము.

## శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో క్విజ్ ప్రోగ్రాం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ట్రాన్సిడెంటల్ మెడిటేషన్ గ్లోబల్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ శిక్షకులైన న్యూజిలాండ్ కు చెందిన మైఖేల్ మరియు డెన్మార్కు చెందిన డోమినిక్ మరియు పేర్లే పాల్గొన్నారు వీరు ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలలకు భావోద్వేగ స్థిరత్వం సృజనాత్మకత మేధోసామర్థ్యాన్ని పెంచే విప్లవాత్మక పద్ధతిని పాఠశాలలకు అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలను ఎంచుకోవడం జరిగింది. వీరు శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాల్గొని తమ ఆర్గనైజేషన్ యొక్క ఉద్దేశాలను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు మరియు హెచ్ఎం సుమా కు తెలియజేశారు. పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన క్విజ్ ప్రోగ్రాంలో గెలిచిన వారికి ముఖ్య అతిథులతో బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమము ఆర్గనైజేషన్ సభ్యుడు పవన్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు... వందరోజుల కార్యాచరణ సద్వినియోగం చేసుకోవాలి

- వజ్రకరూర్ ఎంఈఓ 2 తిమ్మప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ అమలు చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వజ్రకరూర్ మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం ప్యాపిలి కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న వంద రోజుల కార్యాచరణను ఎంఈఓ తిమ్మప్ప శుక్రవారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు ఉన్న సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదువు కోవాలని సూచించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల పట్ల పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలన్నారు. తొలుత ప్రధాన పాఠ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పబ్లిక్ పరీక్షలు అంటేనే విద్యార్థుల్లో భయం పుట్టుకొస్తుందని, ఎలాంటి ఆందోళన చెందకుండా నిర్భయంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థుల్లో మనోధైర్యం నింపారు. ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఉన్నత కీర్తిని తెచ్చి పెట్టాలని ఎంఈఓ తిమ్మప్ప ఆకాంక్షించారు. అనంతరం ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్ గోవింద నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ నూనె గింజల మిషన్ పట్ల రైతులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ నూనె గింజల మిషన్ లో భాగంగా రైతులు వేరుశెనగ పంట సాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడి పొందేందుకు అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండలంలోని షేక్షాన్నిపల్లి రైతు సేవా కేంద్రంలో ఏవో శుభకర్ శుక్రవారం జాతీయ నూనె గింజల మిషన్ పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ నూనె గింజల మిషన్ లో భాగంగా వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, నువ్వులు తదితర నూనె గింజల పంటల దిగుబడి పెంచుకునేందుకు అవసరమైన సలహాలు సూచనలను ఏవో రైతులకు వివరించారు. ప్రస్తుతం రబీ భాగంగా బోరు బావుల కింద సాగు చేసే వేరుశనగ లో ప్రతి రైతు ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకుంటే కాయ సైజు తో పాటు బరువు, నాణ్యత పెరిగి ఆశించిన దిగుబడి కి అవకాశం ఉంటుందని చెప్పారు. పురుగుమందులను సకాలంలో పిచికారి చేసుకుంటే దిగుబడి పెంచుకోవచ్చని గుర్తు చేశారు. అనంతరం పట్టణంలోని ఉద్యాన శాఖ కార్యాలయంలో ఏ పి ఎఫ్ ఆర్ పట్ల రైతు సేవ కేంద్రం సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. విశిష్ట గుర్తింపు నమోదు లో చోటు చేసుకున్న లోటుపాట్లను ఏవో శుభకర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని వీలైనంత త్వరలో పూర్తి చేయాలని వ్యవసాయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది చిక్కన్న, గోపాల్ నాయక్, భీమేష్, వన్నప్ప, తెదేపా మండల కన్వీనర్ ఎన్ విజయభాస్కర్, మాజీ ఎంపీటీసీ నరిశెట్టి చలపతి, నాయకులు గుర్రం నరేష్, రైతులు పాల్గొన్నారు.

## 4 గంటల సేపు విద్యుత్ నిలిపివేత

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని 74 ఉడేగోళం 132 కేవీ సబ్ స్టేషన్లో కొత్తగా ఏ.బీ. స్విచ్చులు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా రాయదుర్గం మండలంలోని బీఎన్ హళ్లి, గుమ్మగట్ట మండలంలోని భూపసముద్రం సబ్ స్టేషన్ల పరిధిలో 4 గంటల పాటు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ బాలచంద్ర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8.30 గంటల నుండి 12.30 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్న సందర్భంగా విద్యుత్ వినియోగదారులు రైతులు సహకారంచాలని ఆయన కోరారు.

## శ్రీ నెట్టికంటుని నిత్య అన్నదాన పథకమునకు రూ.1,50,000లు విరాళం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి నిత్యాన్నదాన పథకానికి బళ్లారి జిల్లా వాస్తవ్యులు బి విజయలక్ష్మి , బి సరస్వతమ్మ కుటుంబ సభ్యులు రూ.1,50,000లు ( ఒక్క లక్ష 50వేల రూపాయలు) ను విరాళముగా ఆలయ పర్యవేక్షకులు పి వెంకటేసులు కు సమర్పించారు. దాతలకు రశీదు ఇచ్చి, శ్రీ స్వామి వారి శేష వస్త్రం, శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.

## పూర్తి అటెండెన్స్ ఉన్న విద్యార్థులకు బహుమతులు అందించిన ఎంఈఓ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుత మండల విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి విద్యార్థులు అటెండెన్స్‌లో, చదువులో ప్రోత్సహించాలని మంచి ఉద్దేశంతో విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా పూర్తి అటెండెన్స్ ఉన్న వారికి ప్రతి నెల విద్యార్థులకు బహుమతులను అందజేశా కార్యక్రమంలో భాగంగా జనవరి నెలకు సంబంధించి మొత్తం 34 మంది విద్యార్థులకు బహుమతులను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. ఎంఈఓ మల్లారెడ్డికి, బహుమతులు ఇవ్వడానికి సహాయము అందించిన వనితాకు పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మించండి



**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలో నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని శుక్రవారం నాయీ బ్రాహ్మణులు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత టీడీపీ ప్రభుత్వం నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్కు స్థలాన్ని కేటాయించిందన్నారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడితే నిరుపేద నాయీ బ్రాహ్మణులు శుభకార్యాలుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు వెంకటరమణ, బాలాజీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, MAHAL NOORMOHAMMAD my wife name MAHAL SAHERA BANU (Old Name) Residing at D.No-1-367-d1, Gandhi Nagar, RS Road, Kadiri Town, Sri Sathya Sai District AP-515591, change of my wife name as from MAHAL SAHERA BANU (Old Name) to **MAHAL SAHERA BEGUM** (New Name) hence forth my wife name being called as **MAHAL SAHERA BEGUM** for all purposes.



## ఎస్బి కానిస్టేబుల్ వెనుక షాడో వ్యవహారం..!!

**చర్యలు తీసుకోకుండా చడి చప్పుడు కానివ్వకుండా...**

**జిల్లాలో తీవ్ర దుమారం రేపుతున్న వైనం**

# ఇసుక బకాసురుడిని కాపు కాస్తున్నదెవ్వరు..?

**అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గ పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక బకాసురుడి వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశానికి సంబంధించి వరస కథనాలు ప్రచురిస్తున్నా.. ఆ కానిస్టేబుల్ వెనుక ఉన్న షాడో వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు, నాయకులతో చట్టపట్టాల్ వేసుకుని తిరుగుతున్నా అతనిపై కనీసం ఎలాంటి చర్యలు లేకుండా పూర్తిగా అతనికి వత్తాసు పలికే విధంగా వ్యవహరిస్తున్న వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.**

పెద్దవడుగూరు, మేజర్ న్యూస్




**ఎస్‌బి కానిస్టేబుల్‌ని కాపు కాస్తున్నదెవ్వరు..?**

పెద్దవడుగూరు మండలంలో ఎస్బి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆ ఇసుకాసురుడి వెనుక ఉన్న ప్రధాన అండ ఎవరు అనేది ప్రస్తుతం పోలీసు శాఖలో తీవ్రమైన చర్చ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ప్రతి చిన్న అంశాన్ని వైఎస్ఆర్సిపి నేతల వరకు సమాచారాన్ని పూసగుచ్చినట్లు తెలియజేస్తూ వ్యవహారాన్ని తప్పుదోవ పట్టిస్తున్న నేపథ్యంలో అతనిని కట్టడి చేయాల్సిన పోలీసు అధికారులు అతనికి అండగా నిలిచి మొత్తం వ్యవహారాన్ని చెక్కబడుతున్నట్లు విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్సిపి నేతలు పట్టుబట్టి అతనికి ఎలాంటి హాని కలగకుండా పూర్తి స్థాయిలో అతనిని అక్కడే ఉంచాలని పట్టుబట్టినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా ఉన్నతాధికారులు కూడా అతనికి వత్తాసు పలకడం పై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అతనిని రక్షించడంలో మర్మమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఓవైపు పోలీసు శాఖకు సంబంధించిన ఇతర పోలీసులు కూడా అతని తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అవినీతి బకాసురుడిని అక్కడి నుంచి మార్చి తగిన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. సహజంగా పోలీస్ శాఖలో అవినీతి ఆరోపణలు తీవ్రమైన నేపథ్యంలో తక్షణమే వారిని వి ఆర్ కు పంపించడం చూస్తుంటాం. కానిస్టేబుల్ మొదలు పై స్థాయి అధికారి వరకు ఇలాంటి ప్రక్రియనే అవలంబిస్తుంటారు ఉన్నతాధికారులు. అయితే పెద్దవడుగూరు లోని ఎస్ బి కానిస్టేబుల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఇసుకాసురుడిగా తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ.. వైసిపి నేతలతో చెట్టాపట్టాలు వేసుకుని ఇంటిగుట్టు చేస్తున్న ఆ ఎస్ బి కానిస్టేబుల్ విషయంలో మాత్రం మీనమేషాలు లెక్కించడంలో గల ఆంతర్యం ఏమిటో..?

ఏకంగా జరుగుతున్న ఈ అంశానికి సంబంధించి పూర్తి సమాచారాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నేతలకు ఎప్పటికప్పుడు చేరవేస్తున్న వైనంపై కూటమి ప్రభుత్వానికి సంబంధించిన నేతలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు వైఎస్ఆర్సిపి నేతల కనుసన్నలలో నేటికీ పెద్దవడుగూరు మండలంలో మొత్తం వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో అధికారం మారినా పెద్దవడుగూరులో మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతల కనుసన్నలలో వ్యవహారం కొనసాగుతోందన్న అనుమానం కలుగుతోంది. ఇందులో భాగంగా ఎస్బి కానిస్టేబుల్ ఏకంగా పోలీసు వారికి సంబంధించిన పూర్తి సమా చారాన్ని ఎప్పటి కప్పుడు వైఎస్ఆర్సిపి నేతలకు చేర వేస్తున్నాడన్న ఆరోపణలు, వారి అండదండలతో ఇసుక యదేచ్ఛగా వ్యాపారం చేసుకుంటూ మామూళ్ల మత్తులో తూగుతున్నప్పటికీ కనీసం అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

---

## విద్యుత్ శాఖలో ఉద్యోగుల వ్యాపారాలు...

- **విధులకు దుమ్మా.. సొంత బిజినెస్‌ల పైనే శ్రద్ధ...**
- **కిందిస్థాయి సిబ్బంది 12 గంటలు పని చేయాలని హుకుం...**
- **తాను మాత్రం విధులకు హాజరుకాని వైనం...**
- **ఇది రాయదుర్గం ఏఏఓ అరుణిమ వ్యవహారం...**

అనంతపురం మేజర్ న్యూస్

# చీరలమ్మో చీరలు..



వేలకు వేలు కాదు ఆ మాటకొస్తే లక్షలకు లక్షలు ప్రతినెల వేతనం తీసుకుని ఉన్నత స్థాయి ఉద్యోగిని ఆమె. విద్యుత్ శాఖలో కిందిస్థాయి ఉద్యోగులకు ఆమె పేరు చెప్పగానే చెమటలు పట్టి పోతాయి. లేబర్ యాక్ట్ ప్రకారం 8 గంటలు విధులు నిర్వర్తించాల్సి ఉంటే.. ఆమె మాత్రం తనకింద స్థాయి సిబ్బంది 12 గంటలు పని చేయాలని అనధికార హుకుం జారీ చేశారు. పోనీ ఈమె డ్యూటీ మైండేడా అనుకుంటే అచ్చు తప్పు మీరు విద్యుత్ తీగ పై కాలేసినట్టే.

ఔను.. ఇదేదో చిన్న స్థాయి ఉద్యోగి వ్యవహారం కాదు. సాక్షాత్తు విద్యుత్ శాఖలో అసిస్టెంట్ అకౌంటెంట్ ఆఫీసర్ గా ఉన్నత స్థాయి విధులు వెలగబెడుతున్న రాయదుర్గం ఏ ఏ ఓ అరుణిమ కథ కథమిషి.

**అసలు విషయానికొస్తే...**

ప్రస్తుతం రాయదుర్గం అసిస్టెంట్ అకౌంటెంట్ ఆఫీసర్ గా నిర్వహిస్తున్న అరుణిమ విద్యుత్ శాఖలో విధుల్లోకి చేరినప్పటి నుంచి వివాదాస్పదంగానే ఉన్నారు. ఆమె ఎక్కడ పని చేసిన కిందిస్థాయి సిబ్బంది పట్ల చులకన భావంతోనే పనిచేశారని ఇప్పటికి ఆమె వద్ద పనిచేసిన ఉద్యోగులు సిబ్బంది బాహాటంగానే వాపోతుంటారు. ఇక విధుల పట్ల ఆమెకున్న నిక్కచ్చితనాన్ని పరిశీలిస్తే.. ఎవరైనా ముక్కున వేలేసుకో వాల్సిందే. తన కింద పని చేసే అధికార సిబ్బందికి ఒక రూల్.. తనకైతే మరో రూల్ అన్నట్టుగా వ్యవహరిస్తుంటారు ఈ అధికారిణి.

**ఇటీవల.. విచారణ పేరిట రాయదుర్గం వెళ్లిన సీనియర్ అకౌంట్ ఆఫీసర్ కూడా తనిఖీ చేసినట్లు రికార్డుల్లో నమోదు చేయలేదు. ఒక ప్రభుత్వ ఉద్యోగి ఏ పని చేసిన దానికి ఖచ్చితమైన మినిట్స్ ఉంటాయి. మరి ఇంత ఉన్నతాధికారి తనిఖీ చేశానని చెబుతూ.. ఎందుకు రికార్డుల్లో నమోదు చేయలేదు అర్థం కావడం లేదు. ఇది అధికారిక తనిఖీనా.. లేక బేరం సెట్ చేసుకునేందుకు వెళ్లిన వ్యవహారమా..? నిజా నిజాలు పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పై ఉందన్న విషయం గుర్తు ఎరిగితే మంచిది.**




**చీరలమ్మో చీరలు.. విధులకు దుమ్మా.. సొంత వ్యాపారం పైనే శ్రద్ధ..**

రాయదుర్గం ఏఏఓ అరుణిమాకు చీరల వ్యాపారం అంటే ఎక్కడలేని ఆసక్తి. తన భర్తతో కలిసి ధర్మవరం, ఇతర ప్రముఖ పట్టణాల నుంచి చీరలను కొనుగోలు చేసి అనంతపురం నగరంలోని వివిధ దుకాణాలకు హోల్ సేల్ గా విక్రయించడం వీరి సైడ్ బిజినెస్. చేతి ఖర్చులకోసం చిన్నాచితక పనులు చేసుకోకూడదా అంటే.. చేసుకోవచ్చు. అది వచ్చే జీతం కుటుంబాన్ని నడిపేందుకు సరిపోని సగటు చిన్న ఉద్యోగి విషయంలో తప్పేమీ కాదు. కానీ ఇక్కడ అరుణిమ చిన్న ఉద్యోగి కాదు. ఆమె వేతనం లక్షల్లోనే. మరి అంత సంపాదిస్తున్నా కూడా ధన దాహం తీరని ఆమె ప్రభుత్వ విధులకు దుమ్మా కొడుతూ సైడ్ బిజినెస్ ని అభివృద్ధి చేసుకునేందుకే పూర్తి సమయాన్ని వెచ్చిస్తూ ఉండడమే ఇక్కడ ఆక్షేపణయం.




**పనిచేయని బయోమెట్రిక్.. హాజరు రిజిస్టర్ లో కానరాని పేరు, సంతకం**

అనంతపురం సర్కిల్ విద్యుత్ శాఖలో తాను ఏమనుకుంటే అది చేసి తీరే మనస్తత్వం కలిగిన ఏ ఏ ఓ అరుణిమ రాయదుర్గం లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఆమె చీరలు అమ్మడంలో ఫుల్ బిజీగా ఉండడంతో విధులకు హాజరు కావడం లేదన్నది నిష్ఠూర సత్యం. అయితే ప్రభుత్వం బయోమెట్రిక్ ఏర్పాటు చేయడంతో దాన్ని పనిచేయకుండా చేసిన ఘటికురాలని కూడా విద్యుత్ శాఖ ఉద్యోగులు సిబ్బంది అడగకముందే చెప్పేస్తారు. బయోమెట్రిక్ కథ పక్కన పెడితే.. కనీసం హాజరు రిజిస్టర్ లో కూడా ఆమె సంతకం కానరాదు. పైపెచ్చు ఆమె పేరు కూడా రిజిస్టర్ లో లేకపోవడం తీవ్ర ప్రశ్నలకు తావిస్తోంది. మరి ఇలాంటి అధికారినిపై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు ఎవరన్నది మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## వడదెబ్బ సీజనల్ వ్యాధులపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని గువ్వలగుట్టపల్లి గ్రామంలో శుక్రవారం వడదెబ్బ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారులు నిర్వహించారు . వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన ఉండాలని తెలియపరచి వీలయి నంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని, కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని కోరడమైనది. ఈ కార్యక్రమములో సామజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, సబ్ యూనిట్ అధికారి రమణయ్య, ఏంఎల్ హెచ్‌పి సత్యమ్మ, ఆరోగ్య కార్యకర్త పుష్ప, ఆశా కార్యకర్త లక్ష్మీ నరసమ్మ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో 6వ తరగతికి ప్రవేశం కొరకు నోటిఫికేషన్



అగళి మేజర్ న్యూస్: ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరమునకు 6 వ తరగతిలో విద్యార్థులను చేర్చు కొనుటకై తేదీ 20.0 4.2 0 2 5 ఆదివారం రోజు అగళి మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షను నిర్వహించబడునని ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తెలుగు ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పరీక్షను 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 24 నుంచి మార్చి 31 వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్ష ప్రశ్నాపత్రమును ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుందని ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు..

## సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండండి

### - సైబర్ నేరాల అడ్డుకట్టకు రూరల్ పోలీసులు కృషి



తాడిపత్రి మేజర్ న్యూస్ : సైబర్ మోసాల పై తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు విస్తృతంగా ఒకవైపు డిజిటల్ వాహనాలు, ఇంకోవైపు టా%శీ% టా%శీ% వాహనాల ద్వారా పోలీసులు ప్రజల్లో చైతన్యం చేస్తున్నారు. ఇందులో భాగంగా తాడిపత్రి రూరల్ పోలీసులు సైబర్ నెరగాళ్ల బారిన పడకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలా తెలియజేశారు. సీఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం రూరల్ పరిధిలోని పాలిటెక్నిక్, సివిఆర్టి, టెక్ కళాశాలలో డిజిటల్ వాహనాల ద్వారా ఫ్రాడ్ యాప్స్, ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై మోసపోకుండా ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే సజ్జలదిన్నె, బుగ్గ , పలు గ్రామ ప్రాంతాలలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## మాతృభాష తల్లి ప్రేమలా స్వచ్ఛమైనది

### - వైసిపి నాయకులు అమానుల్లా



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక తెలుగు తల్లి విగ్రహం కూడలిలో శుక్రవారం వైఎస్ఆర్ సీపీ నాయకులు అమానుల్ల ఆధ్వర్యంలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి మాతృభాష గొప్పతనాన్ని వివరించారు. అలాగే ప్రతి వ్యక్తి మాతృదేవతను, మాతృభాషను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నయాజ్, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఆధార్ క్యాంప్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆధార్ క్యాంపు ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రెండవ రోజు కూడా నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా తెలిపారు. పంచాయతీ పరిధిలోని చిన్నపిల్లలకు నూతన ఆధార్ కార్డులు, విద్యార్థులకు, ప్రజలకు ఆధార్ కార్డులో పేరు, ఇంటి పేర్లు మార్పులు చేర్పులు, అడ్రస్ మార్పులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆధార్ స్పెషల్ క్యాంపులు ఆయా గ్రామ సచివాలయాల్లోనే నిర్వహించడం పంచాయతీ ప్రజలకు మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని ఎంతమంది పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.



### గ్రామ సర్వతోముఖాభివృద్ధికి

## వాటర్ షెడ్ ఎంతో ఉపయోగం : ఎమ్మెల్యే

**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్ :** గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి వాటర్ షెడ్ పనులు ఎంతో ఉపయోగపడతాయని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన జీవన ప్రమాణాలు ఈ ప్రాంతంలో ఈ కార్యక్రమం ద్వారా అలవాటు చేసుకోవాలని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వాళ్లకు 90 శాతం సబ్సిడీతో పనిముట్లు ఇస్తుండటం ఎంతో సంతోషం అలాగే మిగతా వాళ్లకు 80 శాతం సబ్సిడీతో పనిముట్లు అందజేవిస్తుండటం సంతోషమని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని తెలియ జేశారు. వర్షాభావ ప్రాంతంలో నిర్దిష్ట విధానాలతో వాన నీటి సంరక్షణ చేసి భూగర్భ జలాలను పెంచడం వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. చెక్‌డ్యామ్‌లు, ఊట చెరువులు లాంటి నిర్మాణాలతో నీటిని నిల్వ చేస్తారు. వాగు లు, వంకల వెంట మొక్కలు, అనేక రకాల చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ చేపడతారు. తద్వారా వర్షపాతాన్ని పెంచే ప్రయత్నం చేస్తారు. ఈ వాటర్ షెడ్ పథకం మరింత అభివృద్ధి కోసం మార్గదర్శక సూత్రాలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, దేవేంద్ర నాయక్ ఎంపీడీవో అంజనప్ప, ఎంపీపీ ఈటె రాము, హెచ్‌ఎం శిరీష, అడిషనల్ పిడి. సుధాకర్ రెడ్డి ,ఏపీ డి కృష్ణ చైతన్య, పిఓ రవీందర్ రెడ్డి, టి వో ఐ ఎన్ సి వి భాస్కర్ , శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు దండే రవి, భాష, గంగిరెడ్డి, రుక్మానం దరెడ్డి, రమేష్ రెడ్డి, భాస్కర్ నాయుడు, శేషాద్రి నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రూప్-2 పరీక్షల కోసం పటిష్టమైన ఏర్పాట్లు

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఈనెల 23వ తేదీన ఆదివారం నిర్వహించే ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలో ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు నిర్వహించే ఎస్.ఎస్.బి.ఎన్ మరియు ఎస్.వి డిగ్రీ కళాశాలల్లో ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలన్నారు. కళాశాలల్లో సీసీటీవీ కెమెరాలు అన్ని పనిచేసేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఆలోచన ప్రజల బాగు కోసమే

### - కదిరి ని బ్రాండ్ గా తీర్చిదిద్దుతా - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** తాను చేసే ప్రతి ఆలోచన ప్రజల బాగు కోసమేనని.. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు ప్రజల కోసం పని చేస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా గృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడారు. కదిరి నియోజకవర్గం లో అవినీతి పాల్పడితే ఏ పార్టీ కి చెందిన వారైనా, రియల్ వ్యాపారుల మోసాల పై కఠినంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. తాను కులం, మతం చూడనని అందరి సంక్షేమమే ధ్యేయమని పేర్కొన్నారు. సబ్ రిజిస్టర్, మున్సిపా లిటీ, పోలీస్ వ్యవ స్థలు గడిచిన వైసిపి పాలనలో అస్తవ్యస్త మాయ్యాయన్నారు. ప్రభుత్వంలో పోలీస్ తొడలు కొట్టి మీసం మెలేయడం, గంజాయి అమ్మేవారిని భుజాలపై ఎక్కించి విచ్చలవిడి పాల్పడ్డారని, ఇకపై ఇలాంటి ఆలోచనలకు స్వస్తి పలికాలని, అందుకే కఠినంగా వ్యవహరి స్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 20 సంవత్సరాలుగా రాజకీయాలు చేస్తున్నానని , వచ్చి పోయే రాజకీ యాలు చేయలేదని విమర్శించారు. తానెప్పుడు పదవి, అధికారం కోసం కాసుకొని కూర్చో లేదని , నిరంతరం ప్రజల సంక్షేమం బాగోగుల కోసం ఆలోచనలు చేశానని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నందుకు హుందా తనంగా వ్యవహరిస్తూ సంక్షేమాన్ని కొనసాగి స్తున్నట్లు వివరించా రు. తప్పు చేసిన వారికి బుద్ధి చెబుతామని ప్రజల సైతం ఆ విష యాన్ని గ్రహించాలని ఎమ్మెల్యే తెలిపారు. అక్రమార్కులపై పోరాటానికి తాను ఎప్పుడు సిద్ధమ న్నారు. కదిరిని బ్రాండ్ గా తీర్చి దిద్దుతానని అభివృద్ధి, సంక్షేమం లోనూ తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు తెలిపారు. ప్రజలు ఓట్లేస్తేనే గెలుస్తామని వారు ఎప్పుడూ మంచి నాయకున్ని కోరుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు. తాను ఏ ఆశయంతో రాజకీయాలు చేస్తు న్నాను అదే ఆశ యాన్ని తను ఊపిరి ఉన్నంతవరకు కొనసాగిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## అక్రమాలకు కేరాఫ్ వైసీపీ... అభివృద్ధికి కేరాఫ్ టీడీపీ..!

### - తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి

పామిడి, మేజర్ న్యూస్ అక్రమాలకు వైసీపీ కేరాఫ్ అయితే అభివృద్ధికి టీడీపీ కేరాఫ్ అని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడు నెలల్లోనే ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేయడంతో ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఆపార్టీ పత్రికలో అవాస్తవాలను ప్రచురితం చేయిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణలు, అక్రమాలు వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఐదేళ్లలో వైసీపీ నాయకులు అక్రమాలుపై బహిరంగ సభకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్బీరా, వైస్ ఎంపీపీ కాయల మహేష్, ఏపీ గిరిజన సహకర సంస్థ డైరెక్టర్ రమేష్ నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, జయకుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్ బాషా, నాయకులు బొమ్మా మోహన్ కృష్ణ, వడ్డే ఆనంద్, సుంకప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.



# కస్తూరిబాగాంధీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ

నల్లమాడ, మేజర్ న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి నల్లమాడ మండల ప్రత్యేక అధికారి కిష్టప్ప నల్లమాడ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఇన్ఫ్రా స్ట్రక్చర్, పాఠశాల రికార్డ్స్ ను పరిశీలించడం జరిగింది. పాఠశాల పరిసరాలను, శుద్ధ జల నీటి ప్లాంట్ ను విద్యార్థుల భోజనానికి ఉపయోగించే కూరగాయలు, పప్పు దినుసులు నాణ్యత, అదే విధంగా వంట గది వంటగది పరిసరాలను విద్యార్థులు ఉపయోగించే డార్మెటరీలను, బాత్రూంలు, టాయిలెట్లను పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అందించే మంచినీటి వాటర్ ట్యాంకులను పరిశీలించారు. పాఠశాల లోని బాత్రూం లు, టాయిలెట్ తలుపులు మరమ్మతులు చేపట్టడం కోసం డార్మెటరీలు ఎలక్ట్రికల్ మరమ్మతుల సాధించే విధంగా ఇప్పటి నుండే వారికి ప్రణాళికలు సిద్ధం చేసి సిబ్బంది ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు పనుల నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా సమగ్ర శిక్ష అధికారి కి నివేదిక పంపించాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ శోభారాణిని ఆదేశించారు. తదనంతరం విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచి చూసి మరింత నాణ్యతగా భోజనం తయారు



చేయాలని వంట సిబ్బందికి సూచిం చారు. అపరిశుభ్రతంగా ఉంటే చర్యలు తప్పవని ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కోనే విధంగా చూడాలని తెలిపారు. పరిసరాలు బాగుంటే పిల్లలకి ఇటువంటి అనారోగ్యాలకు గురి కాకుండా ఉంటుందన్నారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఇప్పటి నుండే వారికి ప్రణాళికలు సిద్ధం చేసి సిబ్బంది ఉపాధ్యాయులు తోడ్పాటు అందించాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు, కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ శోభారాణి, సి ఆర్ ఎం టి లు, మదర్ అలీ,హరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ లోని వివిధ గ్రామాల్లో విద్యుత్ స్టార్టర్లు, తాగునీటి బోరు బావులకు అమర్చిన మోటార్ కాలిపోవడంతో విషయాన్ని గ్రామ సర్పంచ్ రమావత్ భారతి దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ స్పందించి విద్యుత్ మోటార్లు, స్టార్టర్లు, పైప్ లైన్ లు మరమ్మతులు చేసి తాగునీటి సమస్య పరిష్కరించి నట్లు తెలిపారు. సోమ గుట్టపల్లి, కుటాలపల్లి, నల్లమాడ క్రాస్ తదితర గ్రామాలలో మరమ్మతులు చేయించడంతో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో ఆయా గ్రామ ప్రజలు సర్పం పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో మొదట నేర్చుకునేది మాతృభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి. తన తల్లిని ఎవరూ చెప్పకుండానే అమ్మా అని బిడ్డ ఏ విధంగా పిలుస్తాడో మాతృభాష కూడా అలాంటిదే. మాతృభాష సహజంగా అబ్బుతుంది. అమ్మ అంటే మాతృభాష. అందుకే బిడ్డ అమ్మను కాపాడుకున్నట్లే మాతృభాషను కూడా కాపాడుకోవాలి. తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఆర్ ఎన్ రవికుమార్ గణిత శాస్త్ర అధ్యాపకులు పి శివప్రసాద్ వాణిజ్యశాస్త్ర అధ్యాపకులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎంసి ఓబయా డాక్టర్ జి ఓబులేసు అర్థశాస్త్ర అధ్యాపకులు దస్తగిరి ఆంగ్ల శాస్త్ర అధ్యాపకులు వై గంగరాజు కంప్యూటర్ శాస్త్ర అధ్యాపకులు బాలాజీ నాయక్ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఆనంద్ , నాగేంద్ర అధ్యాపకేతర సిబ్బంది ఎం రామాంజనేయులు శంకర ఉదయ హరి విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తరిమెల వంశీ గోకుల్ రెడ్డి నియామకం



శింగనమల,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శింగనమల నియోజకవర్గానికి చెందిన తరిమెల వంశీ గోకుల్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజనాథ్ కు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నా ప్రత్యేక కృతజ్ఞతలని తెలియజేశారు. తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రస్త్యేక కృతజతలని తెలిపారు. రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్ అన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులందరికి అందుబాటులో వుంటానని తెలియజేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లో శ్రీ సరస్వతి యూపీ స్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల లేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ సనత్ కుమార్, కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ మన తీయనైన భాష మాతృభాష అని, అమ్మలాంటి మాతృ భాషను అందరూ అవలంబించాలని వారు తెలిపారు. విద్యార్థులు మాతృ భాష గొప్పతనం వాటిని రచించిన కవుల గురించి వివరించారు. తెలుగు అక్షరాలైనటువంటి అ, ఆ ఆకారంలో ప్రదర్శించిన విద్యార్థుల విన్యాసం చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణ పరిధిలో గల చౌటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మండల ఎంఈఓ నరసింహమూర్తి శుక్రవారం రోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీలో భాగంగా మధ్యాహ్న సమయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు అనంతరం పాఠశాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి కొన్ని విషయాల గురించి చర్చించి పాఠశాల విద్యార్థులకు శుభ్రతతో పాటు నాణ్యమైన భోజనాలు అందించాలని ఈ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆయన తెలియజేశారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి మాతృభాష ఎంతో దోహదపడుతుంది

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల సమగ్ర వికాశానికి మాతృభాష ఎంతో దోహదపడుతుందని పెదపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల ప్రధానోపాధ్యాయురాలు రమామణి అన్నారు. శుక్రవారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేట స్వాగతోపన్యాసం చేశారు. తెలుగు తల్లి చిత్రపటాలకు పుష్ప మాలాలంకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ ఐరాస అనుబంధ సంస్థ యునెస్కో ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాతికేళ్ళుగా ప్రపంచవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని వివరించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు య. సోమశేఖరరాజు, మోహన్ సోమశేఖర్ రాజు, శేఖర్ రెడ్డి, బాలాజీ మాట్లాడుతూ " మాతృభాష అమ్మపాల వంటిది, పరభాష పోత పాల వంటిదని రవీంద్రనాథ్ రాగూర్ మాటలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సన అవసరముందన్నారు. చైనా, జపాన్, జర్మనీ లాటి అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాషా బోధన వల్లనే నేడు ఇతర దేశాలతో పోటీ పడుతూ సాకేతికంగా దూసుకుపోతున్నాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు



నిర్వహించిన వ్యాసరచన, ప్రహేళిక తదితర పోటీలలో విజేతలకు బహుమతులందించారు. దేశభక్తి, వూత్యభాష, సంస్కృతీ సాంప్రదాయాలు, శ్రీ ఔన్నత్యం మొగిన నేపధ్యలుగు పాటలకు నృత్యాలు చేసిన విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశా ల ఉపాధ్యాయులు వెంకటేశులు, గోపాలరావు, చెన్న క్రిష్టా రెడ్డి, నాగభూషణ, విష్ణు వర్ధన్, వెంకటరముడు, రామ్మూర్తి, సుగుణమ్మ, మధు, శ్రీనివాసులు, సురేశ్ బాయి, మల్లికార్జున, రమాదేవి, సూర్యనారాయణ, రాజేశ్వరి, జ్యోత్న తదితరలు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన డిఎల్పిఓ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల శివారు వడ్డీ పేట లోని పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శుక్రవారం ధర్మవరం డివిజన్ పంచాయతీ అధికారి శివకుమారి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీ పరిధిలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే పంచాయతీ పరిధిలో నిత్యం పారిశుధ్య కార్మికులు సేకరించి వ్యర్థాలు, చెత్త నుండి ఈ కేంద్రాలలో తడి పొడి చెత్తలను వేరు చేయడం జరుగుతుందన్నారు..తడి చెత్త నుంచి రైతులకు అవసరమైన సేంద్రీయ ఎరువులు శాస్త్రీయ విధానంలో తయారు చేయడం, పొడి చెత్త నుండి సేకరించిన ఇనుము, ప్లాస్టిక్, తదితర వస్తువులను వేరుచేసి విక్రయించడం జరుగుతుందని తద్వారా పంచాయతీ కి ఆదాయ వనరుగా ఈ కేంద్రాలు నిలుస్తున్నాయన్నారు. పట్టణ శివారులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో సేంద్రియ ఎరువుల తయా రీని చుట్టు ప్రక్కల పంచాయతీల పరిధిలోని కేంద్ర నిర్వాహకులకు ముదిగుబ్బలో శిక్షణ ఇవ్వడం కోసం మోడల్ షెడ్డుగా ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలి పారు. శిక్షణ కేంద్రానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలిపినట్లు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజుల, సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రా యుడు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## జమ్మానిపల్లిలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నిర్వహణ



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర మండల పరిధిలో గల జమ్మాని పల్లిలో శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం నిర్వహించారు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ లాంటి మరెన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందేందుకు రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరిగా ఉండాలని అక్కడికి విచ్చేసిన రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ అధికారులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆహార పొట్లాలు అందజేత

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆకలి బందం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మోతి శంకర్ పుట్టినరోజు సందర్భంగా ఆ సంస్థ సభ్యులు నాగయ్య, మారేష్, సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పేదలకు ఆహారపొట్లాలు అందజేశారు. ఈ సందర్భంగా



శంకర్ మాట్లాడుతూ నా పుట్టిన రోజున మా సంస్థ సభ్యులు మంచి కార్యక్రమాన్ని చేయడం అభినందనీయమన్నారు. మునుముందు కూడా అందరి సహకారంతో మరెన్నో సమాజ సేవలు చేస్తామని తెలిపారు. అలాగే ప్రజలు కూడా పుట్టిన రోజులు, పెళ్లిరోజులు చేసుకునే వారు ఓ పూట అన్నం కోసం ఎదురు చూసే అభాగ్యులకు ఆహారం అందజేసేం దుకు మా సంస్థ సభ్యులను సంప్రదించాలని ఆయన కోరారు.

## టమోటా రైతులు .అధైర్యపడవద్దు.

# ప్రభుత్వమే పంట కొంటుంది

- టమోటా రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా - ఆలమూరులో టమోటా పంటను పరిశీలించిన ఎమ్మెల్యే
- 15కిలోల బాక్స్ రూ.50నుంచి వంద రూపాయలు మాత్రమే పలుకుతోందన్న రైతులు
- ప్రభుత్వం కిలో రూ.8లతో కొనుగోలు చేస్తుందని హామీ

**రామగిరి మేజర్ న్యూస్:** టమోట పంటకు గిట్టుబాటు ధరలు లేవని రైతులు ఆందోళన చెందవద్దని.. ప్రభుత్వమే మీ పంట కొనుగోలు చేస్తుందని రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత భరోసా ఇచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామసమీపంలో రైతులు నారాయణ తదితరులు సాగు చేసిన టమోటా పంటను ఆమె పరిశీలించారు. పంటకు ఎంత పెట్టుబడి పెట్టారు.. ఎంత మేర దిగుబడి వచ్చింది.. ప్రస్తుతం ధర ఎంత వరకు పలుకుతోందని ఆరా తీశారు. మొన్నటి వరకు ధరలు బాగా ఉండేవని.. ప్రస్తుతం ధరలు తగ్గిపోయా యాన్నారు. కనీసం మార్కెట్ కు తరలిస్తే.. పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. మార్కెట్లో ప్రస్తుతం 15కిలోల బాక్స్ 50నుంచి వంద రూపాయలు పలుకుతోందని.. అది కూడా మొదటి రకంకి మాత్రమే ఈ ధర ఉందన్నారు. కనీసం 150నుంచి నుంచి 250రూపాయల వరకు ధర ఉంటే.. తమకు గిట్టుబాటు అవుతుందని రైతుల న్నారు. ఎమ్మెల్యే సునీత వెంటనే మార్కెటింగ్, ఉద్యాణ శాఖ అధికారులతో మాట్లాడారు. ధరలు ఎందుకు తగ్గాయని ఆరా తీశారు. నాందేడ్, నాగపూర్, తెలంగాణ, తమిళనాడు, ఛత్తీస్ ఘడ్ తో పాటు ఉత్తర భరతదేశంలో దిగుబడి ఎక్కువ రావడంతో ఎక్స్



పోర్టు లేక ఇక్కడ ధరలు తగ్గాయని అధికారులు తెలి పారు. ప్రతి ఏటా ఈ సమయానికి పంట దిగుబడి ఉండదని, ఈ సంవత్సరం ఇంకా దిగుబడి ఉండడంతో మార్కెట్ ఎక్స్పోర్ట్ లేక ధరలు పడిపోతు న్నాయన్నారు. దీని వలన రైతులకు నష్టం ఉంటుం దన్నారు. రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ప్రభుత్వం రైతుల నుంచి టమోటా ను కొనుగోలు చేస్తుందన్నారు. అనంతపురం జిల్లా నుండి ప్రభుత్వం టమోటాను కొనుగోలు చేసి విజయ వాడ రైతు బజార్లకు సరఫరా చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకం అయిన మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం( మిస్)లో నాఫెడ్ , ఎన్ సి సి ఎఫ్ ద్వారా రాష్ట్రంలో ఉన్న టమోటాను అన్ని ఆపరేషనల్ ఖర్చులను వారే భరించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందన్నారు. దీనివలన కిలో టమోటా ధర సుమారు రూ.10 నుంచి రూ.15ల వరకు రైతులకు అందుతుందన్నారు.

అంతే కాకుండా రాష్ట్రంలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా ఈ టమాటోలను పంపి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా అన్ని రకాల చర్యలు కూడా తీసుకుంటోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోనే నడుస్తున్న ఈ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారులు బాధ్యతగా పనిచేయాలి

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్ : సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు, సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి ప్రతి సివిల్ సప్లైస్ డిప్యూటీ ఎమ్మార్వోలు కేసులు నమోదు చేయవలసిందిగా ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్య బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.



ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ కేవైసీ చేయించుకుని కార్డు లేని సభ్యులు 28.2.25 తేదీ నాటికి సదర చౌక్య ధాన్యపు దుకాణా నందు ఈ కేవైసీ చేయించుకునే ఎడల వారి పేరును రేషన్ కార్డు నుంచి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తొలగించడం జరుగుతుంది. ఆర్డీవోలు కూడా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ చౌకు ధర దుకాణాలను తనిఖీ చేయాలి. ఎం డి యు వాహనాలను మరియు గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడినుండి లోపాలు తలెత్తునుచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు రేపటి రోజు నుండి ప్రతి మండలం ఎమ్మార్వోలు, చౌక ధాన్యపు డీలర్లు, ఎండియు వాహనదారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి కోవాలని అక్రమాలకు పాల్పడకుండా సూచనలు ఇవ్వాల్సిందిగా పేర్కొన్నారు. మన జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థలో రాష్ట్రస్థాయిలో దిగువ స్థాయిలో ఉన్నది మన ముందు వరుసలో తీసుకుని పోయే విధంగా మీరందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి వంశి కృష్ణారెడ్డి, మేనేజర్ అశ్వర్ధ నాయక్, ఆర్డీవోలు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, కదిరి ఆర్డీవో శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, 32 మండలాల సివిల్ సప్లై డిప్యూటీ ఎమ్మార్వోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తుంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి

### - జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : జైలుకెళ్ళిన వాళ్లను జైల్ దగ్గరికి వెళ్లి పరామర్శించడం జై కొట్టించుకోవడం కాదని సీఎం చంద్రబాబు గాని మంత్రులు గాని తప్పు చేస్తుంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాల అంటూ జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ పై సెటైర్లు వేశారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో కేంద్ర బడ్జెట్ పై జిల్లా మేధావులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్, బెంగళూరు ప్యాలెస్, లోటస్ పాండ్ ప్యాలెస్ కు ఇలా ప్యాలెస్ లో చుట్టూ తిరగడం తప్ప అసెంబ్లీకి వెళ్లడం సీఎం జగన్మోహన్ రెడ్డికి రాదని ఎద్దేవా చేశారు. జగన్ సొంత చెల్లి, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రభుత్వ వైఫల్యాలపై అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించండి అంటూ మొత్తుకుంటున్నా మాజీ సీఎం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎంయస్ పార్ధసారధి, జాతీయ కార్యవర్గ సభ్యులు అంబటి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అమరేంద్ర కత్తి రాజారెడ్డి మేకల శ్రీనివాస్, సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు రాష్ట్ర కల్లుగీత ఫెడరేషన్




కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ , ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి జిల్లా కోశాధికారి సురేంద్ర బాబు జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి గంగిశెట్టి, పైపల్లి నరసిం హులు, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ సోకే రామాంజనేయులు నారాయణ రమేష్ బాబు లక్ష్మీనారాయణ నాయక్, నారాయణ స్వామి, పెనుగొండ కన్వీనర్ మెదర శ్రీనివాస్ లక్ష్మీనారాయణ, ధర్మవరం బీజేపీ అధ్యక్షుడు జింకా చంద్ర, ఓబులేసు, పెద్ద ఎత్తున మేధావులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ నందు ఏపీఎస్ ఆర్టీసీ ఐదు కొత్త బస్సు లను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూజలు చేసి ప్రారంభించారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాక సందర్భంగా ఆర్టీసీ డిఎం తో పాటు అధికారులు కేన స్వాగతం పలి కారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులు నడపడం జరుగుతుంది. ప్రయాణికు లు ఆర్టీసీ బస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మైనుద్దీన్, ఆర్టీసీ అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## నవోదయం పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

నాటుసారా నిర్మూలన కోసం కదిరి ఎక్సేంజ్ స్టేషన్ పరిధిలోని నవోదయం -2 కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎక్సేన్సీ వీరారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా నవోదయం పోస్టర్లను ఎక్స్చేంజ్ పోలీసులు ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమం అమలుకై రెవెన్యూ, పంచాయతీరాజ్ ఎంపీడీవో కార్యాలయ శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపి కార్యాచరణ రూపొందించడం జరిగిందని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషక ఆహారంతోనే ఆరోగ్యకరమైన జీవితం

.. ఎంపీడీవో

**తనకల్లు, మేజర్ న్యూస్:** అధిక పోషకాలు గల ఆకుకూరలు, కూరగాయలు సక్షం అంగన్వాడి కేంద్రాలలో పండించుకొని తినడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలిని సాగించవచ్చని ఎంపీడీవో పూల రెడ్డప్ప పేర్కొ న్నారు.మండల పరిధిలోని కోటపల్లి-2 అంగనవాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శుక్రవారం సక్షం అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం ఆవరణము, పరిసర ప్రాంతాల్లో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ప్రదర్శించడంతోపాటు గర్భవతులకు బాలింతలకు పంపిణీ చేసి వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ గందోడి వారిపల్లె సెక్టార్ పరిధి లోని మల్లి రెడ్డిపల్లి, గుర్రం బైలు, బాబే నాయక్ తండా, రతినే నాయక్ తాండ, కోటపల్లి, గంధోడివారి పల్లి, బాలసముద్రం, పెద్దపల్లి అంగన్వాడి కేంద్రాలలో ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా ఆకుకూరలు కూరగాయలు పండించి వాటిని పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు వండి పెట్టడం



సంతోషించదగ్గ విషయమన్నారు. ఇవి పండించుకోవడానికి అవసరపడే వసతులు ప్రభుత్వం కల్పిస్తే మరింత సులభతరం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి ఫాతిమా, అంగన్వాడి కార్యకర్తలు సాయి లక్ష్మీ భాగ్యమ్మ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో ఫ్రీకాట్ 'బి' మిల్లు గేటు ముందు ధర్నా

- వెయ్యి మందికి పైగా కార్మికులు రోడ్డున పడతారు.
-మిల్లు లాకౌట్ ప్రకటిస్తున్నట్లు సమాచారం.



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం కోడిగేనహళ్లి పంచాయితీలో ఉన్న ప్రికాట్ 'బి' మిల్లు వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా శుక్రవారం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ 1983 వ సంవత్సరంలో ఏర్పడిన ఫ్రికాట్ 'బి' మిల్ చరిత్ర ఎంతో ఘనమైనదానీ ఎందరో కార్మికుల కుటుంబాల్ని పెంచి పోషించి ఉన్నతమైన స్థానంలో నిలబెట్టిన చరిత్ర ఈ మిల్లుకు దక్కిందని కార్మికులకు కార్మికుల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న మిల్లును అందరం కలిసి కాపాడుకుందామని కార్మికులకు పిలుపునిచ్చారు.ఏఐటియుసి మిల్లు అధ్యక్షులు గంగాధరప్ప, ప్రధాన కార్యదర్శి మారుతి రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కాంట్రాక్టు కార్మికులు పని నిలిపివేయటం ఫ్యాక్టరీ కొన్ని డిపార్ట్మెంట్లో రన్ అవుట్ చేయటం కార్మికుల్లో ఆందోళన కలిగిస్తున్న విషయమని, ఇలాంటి పరిస్థితి నుండి యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని వారి కుటుంబాల భవిష్యత్తును మానవతా దృకృథంతో దృష్టిలో ఉంచుకొని తగు నిర్ణయం తీసుకొని ఫ్యాక్టరీ యదా విధంగా కొనసాగించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఏఐటియుసి కార్మిక సంఘం తరపున యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. వేలాది మంది కార్మికుల కుటుంబాలకు ఉపాధిని కల్పించి ఈ పరిగి మరియు హిందూపురం ప్రాంతానికే ఎంతో ఘనకీర్తి తెచ్చినా వస్త్ర మిల్లులలో ఈ ఫ్రికాట్ 'బి' మిల్ ప్రధానమైనదాని ఈ ఫ్యాక్టరీ ఇచ్చిన విద్య ప్రోత్సాహకం వల్ల ఎంతోమంది విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉన్నతమైన శిఖరాలకు చేరుకున్నారని ఇలాంటి పరిశ్రమ నేడు వెలవెలబోకుండా చూడటం కోసం కార్మికులు అందరం ఏకమై పరిశ్రమను కాపాడుకోవడం కోసం కృషి చేయలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి లింగారెడ్డి నరసింహామూర్తి కమల్ భాష సమీవుల్లా సురేష్ ముత్యాలప్ప చాంద్ భాషా రామకృష్ణ రామాంజనేయులు మాచప్ప నారాయణరెడ్డి, రంగప్ప,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు తప్పని సరిగా నమోదు చేసుకోవాలి

- ఏడిఏ సత్య నారాయణ

**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** రైతాంగ సంక్షేమం, అభివృద్ధి, కోసం ప్రభుత్వం అందించే పథకాలు భవిష్యత్తు అవసరాల నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన రైతు ల విశిష్ట సంఖ్య నమోదు కార్యక్ర మంలో ప్రతి రైతు తప్పనిసరిగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక సచివాలయాల పరిధి, రైతు సేవా కేంద్రాలలో నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మండలంలోని ప్రతి రైతు వివరాలు ఈ నెల చివరినాటికి తప్పని సరిగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. మండలంలోని రైతులు వివరాలు, నేటి వరకు నమోదైన రికార్డులు ఆయన పరిశీలించారు, ప్రభుత్వ నిర్దేశ సమయంలోగా రైతుల వివరాలు కచ్చితంగా నమోదు చేయాలన్నారు. విశిష్ట సంఖ్య నమోదు అవ శ్యకతను రైతులకు వివరించి తప్పనిస రిగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నమోదు చేయడల



భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను రైతులకు వివరించారులన్నారు. ఏదైనా సమస్య తల ఎత్తిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నారాయణస్వామి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీనరసింహ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సామూహిక గాయత్రి

# శాంతి హెూమం

**హిందూపురం మేజర్ న్యూస్:-** ఈనెల 23-2-25 వ తేదీ ఉదయం8.30 గంటలకు108 అగ్ని కుండియము లతో 432 జంటల తో సామూహిక గాయత్రి శాంతి హెూమం స్థానిక పట్టణంలోని దండు రోడ్డు మేళాపురం నందు ఏకశిలా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం ఆవరణం నందు జరుపు కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనవలసిందిగా కమిటీ సభ్యులు యోగా శంకర్, దేవాంగం శంకరప్ప, డాక్టర్ సంధ్యా లక్ష్మీ, రవి ప్రకాష్, నరసింహారెడ్డి, ఆర్య సమాజ మిత్ర బృందం శుక్రవారం ఓ ప్రకటనలో కోరడం జరిగింది




## రొళ్ల కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**రొళ్ల మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల కేజీబీవీ పాఠశాలను శుక్రవారం రోజు,డిఎల్ పిఓ,శివ నారాయణ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీలో మొదటగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి అనంతరం తరగతి గదులను వంటగదిని మినరల్ వాటర్ ప్లాంట్ ను టాయిలెట్స్ లను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లా డుతూ..



పాఠశాలను ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారమే విద్యార్థులకు ప్రతిరోజు భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపల్ కు ఆదేశించారు అంతేకాకుండా ఏవైనా సమస్యలు ఉంటే నివేదిక అందించాలని ఆయన తెలియజేశారు.

## వైన్ షాప్ సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లోని చిలమత్తూరు మండల కేంద్రంలోని బాలాజీ వైన్ షాప్ సీజ్ చేసిన ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారులు గత నెల రోజుల క్రితం గోవా, హర్యానా, మహారాష్ట్రాల నుండి అక్రమంగా మద్యం రవాణా చేసుకొని మద్యం షాప్ లో కల్తీ చేసి వైన్ షాప్




నుంచి బెల్ట్ షాపులకు సప్లై జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ జిల్లా పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది అరెస్టు చేసి రిమాండ్ గ తరలించిన పోలీసులు ఈ కేసులో గత మూడు రోజుల క్రితం ముగ్గురు నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించినట్లు తెలుస్తుంది ఈ విచారణలో ఇతర రాష్ట్రాల నుండి సప్లై చేసుకున్న మద్యం బెల్ట్ షాపులకు సప్లై జరిగిందని విచారణలో తెలినట్లు తెలుస్తుంది ఇందులో భాగంగానే చిలమత్తూరు మండల కేంద్రంలోని కొడకొండ చెక్పోస్ట్ వద్ద బాలాజీ వైన్ షాప్ సీజ్ చేసినట్లు సమాచారం ఈ వైన్ షాప్ హిందూపురం పట్టణానికి చెందిన అధికార పార్టీకి చెందిన టిడిపి నాయకులు గుర్తించారు ఎక్సైజ్ పోలీసులు

## పార్టీ ప్రచార కర్తలకు అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై విస్తృత ప్రచారం కల్పించిన పార్టీ సోషియల్ మీడియా విభాగం ప్రతినిధులను రాష్ట్ర పార్టీ ఘనంగా సత్కరిస్తూ పార్టీ గుర్తులతో కూడిన పసుపు జెండా జ్ఞాపికలను పంపింది. ఉత్తమ ప్రతిభకనబరచిన



ప్రచారకర్తలకు జ్ఞాపికలనుఅందజేస్తున్న ఎమ్మెల్యే కాలవ

పలువురికి ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన స్వగృహంలో వాటిని అందజేశారు. ఈ సందర్భంగా చేసిన మంచి పనులను ప్రజలు తెలియజేయడం ప్రతి పార్టీ కార్యకర్త బాధ్యత అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు చేసే మంచిపనులను సోషియల్ మీడియా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. తమ సేవలను గుర్తించి పార్టీ పంపిన జ్ఞాపికలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకోవడం చాలా గౌరవంగా ఉందని గ్రహీతలైన ప్రచారకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ- పంటను సద్వినియోగం చేసుకోండి..ఆర్డీవో



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన ఈ-పంటను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందించే ప్రయోజనం పొందాలని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ తెలిపారు. శుక్రవారం ఆమె ఇనగ లూరు పొలంలో సర్వేనెంబర్ 671 లో రైతు వెంకట నరసప్ప సాగు చేసిన వేరుశనగ పంటను పరిశీలించారు. అనంతరం రైతులతో ఆమె మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అందించే సూచన, సలహాలు పాటించి రైతులు ఈ, క్రాప్ బుకింగ్ అధికారులు తెలిపిన సమయంలో చేసుకొని ప్రభుత్వం అందించే సహాయ సహాయాన్ని పొందాలన్నారు. రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. అలాగే ఈ క్రాప్ తనిఖీ చేపట్టారు. ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఆమె వెంట తహసిల్దార్ అనంత చారి, వీ ఆర్వో, రమణప్ప, అగ్రికల్చర్ అసిస్టెంట్, రెడ్డప్ప, వ్యవసాయ అధికారులు, రైతులు ఉన్నారు.

# అభాగ్యులకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం

**ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇరువురికి ఆర్థిక సాయం మంజూరు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఇరువురికి ఆర్థిక సహాయమును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మెదడు కనితి సమస్యతో బాధపడుతున్న అనంతపురం జిల్లా శారద నగర కు చెందిన మందల అభిషేక్ కుమార్ చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ .2, 50,000 రూపాయలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మందల అభిషేక్ కుమార్ ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అభిషేక్ కుమార్ బెంగళూరులోని ఫోర్టీస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన సగలి అశోక్ రెడ్డి కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 10 లక్షలు రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా అశోక రెడ్డి కుటుంబమునకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఈ సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అశోక రెడ్డి హైదరాబాదులోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్యం సరిగా లేని వారికి, అత్యవసరమైన చికిత్సలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ, వైద్య చికిత్సలకు నిధులను విడుదల చేస్తూ, కుటుంబ సభ్యులకు తోడునీడుగా ఉంటామని తెలిపారు.

## శివ భక్తులకు అన్నదానం

**-ప్రారంభించిన టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, శ్రీధర్..**



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని నసనకోట పంచాయతీ కొత్తగేరి గ్రామంలో శుక్రవారం శివ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ప్రారంభించారు. మాఘ మాసంలో శివునికి మాల వేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. ఈ సందర్భంగా శివ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం తన అదృష్టమని సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పేరూరు నీటి సంఘం అధ్యక్షులు కురుబ లక్ష్మీనారాయణ, కాంత స్వామి ,శ్రీధర్ నాయుడు, డి పోతన్న, టి శ్రీనివాసులు వెంకట్ రాముడు,, రవణ, రవి ,సుబ్బారావు ,ముక్తేశ్వర బి నరేంద్ర , శివ భక్తుల్ను మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలోని నసనకోట సమీపంలోని దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను శుక్రవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిశీలించారు. దుర్గమ్మ ఉత్సవాలను మే నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించాలని పెద్దలు నిర్ణయం తీసుకున్నారు అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మండల కన్వీనర్ సుధాకర్, గంగంపల్లి గంగాధర్ ,కట్టుబడి రామాంజనేయులు , ముత్యాలంపల్లి కాంతి స్వామి, మాదాపురం శంకర్, నసనకోట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృబాషా దినోత్సవం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృబాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాస్కరరెడ్డి, డైరెక్టర్ భాలం లక్ష్మీనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్ గాంధీ, గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... మనిషి జీవితంలో మెదట నేర్చుకునేది మాతృబాషఅన్నారు. జీవితంలో ఎదగాలంటే ఇతర భాషలను నేర్చుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలోకళాశాల ఇన్చార్జ్ రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన ప్రదర్శనలో ప్రతిభ చూపిన సికె పల్లి బీసీ హాస్టల్ విద్యార్థి

**అభినందించిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహమూర్తి..**



**చెన్నేకొత్తపల్లి, (మేజర్ న్యూస్):** చెన్నై కొత్తపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం విజ్ఞాన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో సికేపల్లి మండలంలోని బిసి హాస్టల్ విద్యార్థి గౌతమ్ సాయి ,వి నితిన్ ( ఏడవ తరగతి) విద్యుత్ ప్రవాహం అనే అంశానికి సంబంధించిన వైజ్ఞానిక ప్రాజెక్టును ప్రదర్శించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో ఈ ప్రాజెక్టు మొదటి బహుమతి సాధించింది. విజ్ఞాన ప్రదర్శనలో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహమూర్తి అభినందించారు.

## భూమి ఉన్న రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య..

**రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోండి ..మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత**



**రామగిరి మేజర్ న్యూస్:** రైతులకు వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా అందుబాటులో తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం రైతు గుర్తింపు సంఖ్య నమోదు పక్రియలో వ్యవసాయ సంబంధిత సేవలు పొందడానికి ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపుగా పనిచేస్తుంది అనే రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారి కవిత మాట్లాడుతూ రైతులు రైతు సేవా కార్యాలయంలో రైతు సేవ సిబ్బందిని కలిసి రైతుల ఆధార్ నెంబరు, ఆధార అనుసంధారిక ఫోన్ నెంబరు భూమి రికార్డులు అందజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత పేర్కొన్నారు.

## ఆధునిక పరికరాలతో క్షయ నిర్ధారణ



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఆధునిక పరికరాలతో క్షయ నిర్ధారణ చేయవచ్చని జిల్లా క్షయవ్యాధి నివారణ విభాగం ప్రోగ్రాం కో ఆర్డినేటర్స్ మల్లికార్జున, నాగేంద్రలు పేర్కొన్నారు. క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలలో భాగంఆ స్థానికప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలకు క్షయవ్యాధి గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. క్షయవ్యాధి లక్షణాలు, జాగ్రత్తలు, మందులు, క్షయవ్యాధితో బాధపడుతున్న వ్యాదిగ్రస్థులకు చికిత్స సమయంలో ప్రతినెల ప్రభుత్వం పౌష్టిక ఆహారం కోసం 6నెలల పాటు రూ. 1000 మంజూరు చేస్తోం దన్నారు. క్షయవ్యాదికిమొదటి దశలోనే మందులుతీసుకుంటే త్వరగా కోలుకుం టారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయవ్యాది విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ గాయుత్రిబాయి. ధర్మవరంఅర్బన్హెల్త్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం. ఆవావర్కర్,టీబీ సూపర్వైజర్ పాల్గొన్నారు.

## వర్షం నీరు వెళ్లేందుకు కాలువ ఏర్పాటు



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నుంచి పుట్టపర్తికి వెళ్లే ప్రదాన రహదారి పక్కన టీవీఎస్ షోరూం వద్ద వర్షాలు వచ్చినప్పుడు నీరు బారీ ఎత్తున నిల్వ ఉంటోంది. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులుపడేవారు. దీంతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్నాయుడు, టీడీపీ నాయకులు మాధవరెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకుని మ ఎన్సిపల్ కమిషనర్ ప్రమోద్కుమార్ మాట్లాడారు. దీంతో వారితోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ కేశవ ఎక్సవేటర్సహయాంతో చెరువులోకి వెళ్లడానికి కాలువను తవ్విం చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సాయి, ప్లానింగ్ సెక్రటరీ పుష్పరాజ్, సచివాలయ ఇంజనీరింగ్ సెక్రటరీ సరిత పాల్గొన్నారు.

## రామగిరి ఎస్సైను అభినందించిన ఎస్పీ రత్న



**రామగిరి మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా పోలీస్ బృందానికి శుక్రవారం క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది .ఈ సమావేశంలో రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న , ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ అభినందించారు. ఇటీవల కాలంలో రామగిరి మండలం లో ప్రఖ్యాతిగాంచిన నసనకోట ముత్యాలమ్మ తల్లి ఆలయంలో హుండీ చోరీ జరిగింది. హుండీ నుండి దొంగలించబడిన మొత్తాన్ని వేగంగా రికవరీ చేసినందుకు రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ను అభినందించారు. ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ముత్యాలమ్మ హుండీ చోరీ రికవరీ విషయంలో మా పోలీస్ సిబ్బంది యొక్క అంకిత భావం మరియు సిబ్బంది కృషికి ఈ గుర్తింపు నిదర్శనమని ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయ హుండీని లెక్కించిన ఆలయ అధికారులు



**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలంలో ప్రసిద్ధిగాంచిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ హు 0డిని శుక్రవారం ఆలయ అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో లెక్కించారు , ఈ సందర్భంగా ఆలయ ఈవో రమేష్ బాబు మాట్లాడుతూ,,, దేవాలయంలోని ఉండిని 9 నెలలకు గాను భక్తులు సమర్పించిన ముడుపులు కానుకులను దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి వ న్నూరు స్వామి, గ్రామ పెద్దల,పరివేక్షణలో లె క్కించడం జరిగింది అని తెలిపారు, ఈ లెక్కింపులో 4,79,664-00 ( నాలుగు లక్షల 79 వేల 664 రూపాయలు, ఆదాయం వచ్చినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో, జయప్రకాష్ గౌడ్, బొమ్మయ్య, బాట వెంకటేశు, నారాయణస్వామి, సుధాకర్, ఈశ్వరయ్య, బసన్న గౌడ్, అర్చకులు, మహేష్ స్వామి, ఆలయ సిబ్బంది సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు,





# మాతృభాష ఔనత్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించడం మనందరి బాధ్యత

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాతృభాష ఔనత్యాన్ని భావితరాలకు అందించడం మనందరి బాధ్యతగా భావించాలని, ఇతర భాషల పట్ల మక్కువ పెంచుకొని, మాతృభాష పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, సంస్కృతి, సాంప్రదాయాలు, మానవ విలువలు కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితిలు లేకపోలేదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టీ. ఎన్. మస్తానప్ప, ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్. క్రిష్టయ్య, తెలుగు అధ్యాపకులు ఎం. పరమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు, ఆధ్యాత్మికవేత్త ఆర్. క్రిష్టయ్య పాల్గొని మాతృభాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. భాష ద్వారానే చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు అందుతాయని గుర్తు చేశారు. మాతృభాష మనుషుల మధ్య సామాజిక బాంధవ్యాన్ని నెలకొల్పుతోందని చెప్పారు. భాషను కోల్పోవడం అంటే మన సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు మన ఉనికిని కోల్పోవడమే అన్న విషయాన్ని విద్యార్థులు గమనించాలని సూచించారు. తెలుగు కవి గిడుగు రామ్మూర్తి అన్నట్లు మనకు విలువలు లేకపోయినా, భాషకు విలువలు లేకపోయినా ఆ జాతి దుర్గతి తప్పదన్నారు. మాతృమూర్తి కన్నతల్లి పట్ల మనం ఎంతటి ప్రేమ, ఆప్యాయత, అనురాగం చూపుతామో, మాతృభాష పట్ల అంతే భావన కలిగివుండి, అమ్మ భాషను కాపాడుకోవాలని తెలిపారు. జీవనం కోసం ఏ భాషనైనా నేర్చుకోవచ్చు కానీ కన్నతల్లి వంటి మన తెలుగు భాషను గౌరవించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవడం నేర్చుకోవాలని, లక్ష్యంతో దేనినైనా సాధించవచ్చని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు ఆధ్యాత్మికవేత్త ఆర్. క్రిష్టయ్య ను డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం శాలువాలతో, పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఆంగ్ల ఉపన్యాసకులు నారాయణస్వామి, హిందీ అధ్యాపకులు డాక్టర్ జె కృష్ణవేణి, కామర్స్ అధ్యాపకులు రామాంజనేయులు, కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ రమేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ మోసాలకు

# బలైన బాధితులను ఆదుకోండి

### అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అగ్రిగోల్డ్ కంపెనీ ఆర్థిక మోసాలకు బలైపోయిన లక్షలాదిమంది కస్టమర్లకు ఏజెంట్లకు సత్వరమే న్యాయం చేయాలని ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు కి సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి నాగార్జున, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కొట్రేష్ తో కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ అసోసియేషన్స్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. అగ్రిగోల్డ్ కంపెనీ యాజమాన్యం 8 రాష్ట్రాల్లోని 32 లక్షల మంది నుండి పలు స్కీంలు పేరుతో ప్రత్యక్షంగా రూ.6,380కోట్లను డిపాజిట్ల రూపంలో సేకరించింది మన రాష్ట్రంలో 19.52 లక్షల మంది నుండి 3,986 కోట్లను సమీకరించింది పరివార్ స్కీములు పేరుతో మరికొన్ని కోట్లను సేకరించింది కంపెనీ చైర్మన్ గా ఉన్న అవ్వ వెంకట రామారావు ఆయన సోదరులు కంపెనీ డబ్బులు ఒక్కొక్కరు వందల కోట్లు వ్యక్తిగత ఆస్తులుగా కుటుంబ సభ్యుల పేర్ల మీద బినామీ పేర్ల మీద పెద్ద మొత్తంలో దాచుకుని కంపెనీ బోర్డు తిప్పేశారు అన్నారు. కంపెనీ ఆర్థిక నేరాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు గత పాలన సమయంలో వారి పరిశీలనకు వచ్చిన అంశాలేనని అన్నారు. సమర్థ అధికారంతో ప్రత్యేక కమిటీ ఎస్టీవీ ఏర్పాటు చేసి బాధితుల సమస్యల పరిష్కారనికి కూడిన కార్యచరణకు అధికారులకు అప్పగించి తగిన సిబ్బందిని ప్రత్యేక కార్యాలయం ఇవ్వాలి, బినామీ ఆస్తులను కుటుంబ సభ్యులు పేర్ల ఉన్న ఆస్తులను జప్తు చేయించి అగ్రిగోల్డ్ కస్టమర్లను ఆదుకోవాలి విన్నవించామన్నారు. జప్తు చేసిన ఆస్తుల రక్షణ బాధ్యతను సిఐడి చీఫ్ పర్యవేక్షణలో మండల రెవెన్యూ పోలీస్ అధికారులకు అప్పగించాలని పలు సంస్థల అగ్రిగోల్డ్ ఆస్తులను రికవరీ చేసి అగ్రిగోల్డ్ ఏజెంట్లను ప్రజలను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి వారికి న్యాయం చేయాలని ఇప్పటికే అగ్రిగోల్డ్ ఏజెంట్లకు నగదు చెల్లించిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. జగన్ ప్రభుత్వం పూర్తిగ అగ్రిగోల్డ్ సమస్యలను తీర్చకుండా కాలయాపన చేసి మరింతగా అగ్రిగోల్డ్ బాధితులను సమస్యలకు నెట్టేసింది కనీసం కూటమీ ప్రభుత్వమైన వారికి బడ్జెట్లో తగ్గ సొమ్మును కేటాయించేలా చూడాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తెలియజేస్తున్నానన్నారు. లేని పక్షంలో దశలవారిగా ఉద్యమాలు చేయడానికి పిలుపుస్తామని సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ నాగరాజు ఏపీ రైతు సంఘం రాయదుర్గం తాలూక కార్యదర్శి సిపిఐ నాయకులు అగ్రిగోల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నగేష్, మల్లికార్జున, మరెన్న, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లు రైల్వే డిఆర్ఎంను కలిసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు రైల్వే డిఆర్ఎం ను డిఆర్ఎం ఆఫీస్ నందు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి డిఆర్ఎంను కలిసి గుంతకల్లు పట్టణం లో ఉన్న పలు రైల్వే బ్రిడ్జి ల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పట్టణంలో ప్రదానంగా ధర్మవరం గేట్ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని గత పాలకులు కేవలం రాజకీయ లబ్ది కోసం ప్రజలను మభ్య పెట్టి ఓట్లు సంపాదించుకునేందుకు టెంకాయలు కొట్టి ధర్మవరం గేట్ ను అభివృద్ధి పనులు మొదలు పెట్టామని చెప్పుకున్నారు, కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలలోనే పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం తో మొదలు పెట్టామని తెలిపారు. అలాగే కసాపురం రోడ్డులోని రైల్వే బ్రిడ్జి హైట్ 5ఇంచులు పెంచి తొందర్లోనే ప్రారంభించే కార్యక్రమం చేపట్టామని, హనుమాన్ సర్కిల్ లో కూడా ఫ్లైఓవర్ కి ప్రతిపాదనలు పంపామని కచ్చితంగా వీటన్నిటిని అభివృద్ధి చేసే బాధ్యత నేను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తీసుకుంటామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, బిఎస్ కృష్ణారెడ్డి, ముస్తూర్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నయీముద్దీన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామానికి చెందిన కురుబ శ్రీనివాసులు లను వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేసింది. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ నా రాజకీయ జీవితం 2006 గ్రామ సర్పంచ్ గా మొదలైందని అలాగే బెలుగుప్ప మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా పనిచేశానని, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గా దాదాపు పది సంవత్సరాలు గా, అలాగే జెసిఎస్ కన్వీనర్ గా , వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ గా చేపట్టానని ఈ పదవులు రావడానికి కారణమైన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మరియు నియోజవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అలాగే పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తానని, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందడం హర్షణీయమని, ఆయన మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు తెలిపారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను శుక్రవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతినిధులు హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం రాజు, కళ్యాణ్ దుర్గం ఇంచార్జ్ దురద కుంట తిమ్మరాజు, దివాకర్ మాదిగ, అడ్వకేట్ సురేష్ మాదిగ, మహిళా విభాగం నాయకురాలు మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను దృశ్యాలువ లతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. తనను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులకు మందకృష్ణ మాదిగ ధన్యవాదములు తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# శ్రీ చైతన్య విద్యార్థినికి భరతనాట్యంలో అరుదైన గౌరవం..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య విద్యార్థినికి భరతనాట్యంలో దక్కిన అరుదైన గౌరవం దక్కింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్లో రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలల విద్యార్థులు 3000 మంది పైగా భరతనాట్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, నృత్య గోల్డెన్ స్టార్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్తంగా రికార్డ్స్ ను నమోదు చేశాయి 3000 మంది చిన్నారులలో మన శ్రీ చైతన్య విద్యార్థిని మూడవ తరగతి చదువుతున్న గగన శ్రేయ ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ఈ చిన్నారిని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఇంత చిన్న వయసులోనే ఇన్ని రికార్డులను సాధించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపి వారికి కూడా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సు%శీ% అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షా ద్ ఏవో గోపాల్ డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్ ప్రైమరీ ఇంచార్జ్ భారతి పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో అనంతపురానికి నిధులు రాబట్టాలి

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో సమస్యలు పరిష్కారం కోసం బడ్జెట్ లో అనంతపురం కు అదనంగా నిధులు నిధులు రాబట్టడానికి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృష్టి సారించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తీసుకువస్తా,నడిమి వంకకు ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తా అని హామీలు ఇచ్చారన్నారు.నగరంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా నగర పాలక సంస్థ నిధులతోనే నగర అభిరుద్ధి, ప్రజా అవసరాలు పూర్తిగా తీర్చాలంటే అనంతపురం కు అదనంగా నిధులు కేటాయింపులు జరపాలన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనంత వెంకటరామిరెడ్డి నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారా రూ.25 కోట్లు ప్రత్యేకంగా నిధులు తీసుకురాగా కొన్ని పనులు చేపట్టగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనక్కు వెళ్లిన నిధులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తిరిగి తీసుకురావాలని ఆయన సూచించారు.అదే విధంగా అవసరమైన ప్రాంతాల్లో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణాలకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని కోరారు.అలాగే మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు అనేక హామీలు ఇస్తున్నారని బడ్జెట్ లో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి ఆయా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా వాసి అయినందున నగర అభిరుద్ధికి బడ్జెట్ లో ప్రత్యేక కేటాయింపులు చేయాలని ఆయన కోరారు.

## విగ్రహ ఏర్పాటు వ్యయం నేనే భరిస్తా

### - లక్ష్మి నరసింహ గౌడ్



గాండ్ల పెంట, మేజర్ న్యూస్ :మండలంలోని గాండ్ల పెంట చిన్నమిట్ట వద్ద శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం కొనసాగుతుండగా .. శుక్రవారం ఆలయాన్ని గురుస్వామి లక్ష్మీ నరసింహ గౌడ్ మేనల్లుడు, గోరంట్లకు చెందిన కేతే హరీష్ కుమార్ గౌడ్, కుమారుడు గియాన్ సాయి గౌడ్ సందర్శించారు. ఆ ఆలయం వద్దని శ్రీ లక్ష్మి సమేత శ్రీ విష్ణు భగవానుడి ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చు (విగ్రహంతో సహా) తానే వ్యయం చేస్తానని తెలిపారు. అందులో భాగంగా మొదటి విడతగా రూ 50 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు లక్ష్మీ నరసింహ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## హిందూపురం నుండి మహా కుంభమేళాకు బస్సు ఏర్పాటు




హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి మహా కుంభమేళా ప్రయాగరాజ్, అయోధ్య, కాశి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఈనెల 24 వ తేదీ నడపడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో అధికారులు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.టికెట్ కావలసిన వారు ఆర్టీసీ అధికారులను ఫోన్ నెంబర్ 9440834715 ద్వారా సంప్రదించి టికెట్ పొందగలరని వారు తెలియజేశారు.

## వేతనాల విడుదలపై మైనార్టీ నాయకులు హర్షం



పుట్టపర్తి మేజర్ న్యూస్: 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇమామ్, మౌజన్లకు అందాల్సిన గౌరవ వేతనం విడుదల చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీ హర్షం వ్యక్తం చేశారు. ఆరు నెలలకు సంబంధించిన వేతనం 45 కోట్ల రూపాయలను వక్ఫ్ బోర్డ్ కు విడుదల చేయాలని మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ కు ప్రభుత్వ ఆదేశాలు జారీ చేయగా, ప్రభుత్వం ఆదేశం ప్రకారం నిధులు విడుదల కావడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదన్నారు. ఇమామ్ లకు నెలకు పదివేలు, మౌజన్ లకు నెలకు 5000 చొప్పున అందించడం వల్ల, రాష్ట్రంలోని ఐదువేల మసీదుల్లో ఉన్న ఒక్కొక్క ఇమామ్ కు 60,000, మౌజన్ లకు 30000 చొప్పున అందుతాయి అన్నారు.

## రోస్టర్ పాయింట్స్ సరిచేసిన తర్వాతనే గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి

### - కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ నిరసన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రోస్టర్స్ పాయింట్స్ సరిచేసిన తర్వాతనే ఫిబ్రవరి 23న గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 పరీక్ష రాసే అభ్యర్థులు అనంతపురం కలెక్టరేట్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సంద్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, నిరుద్యోగ జేఏసీ నాయకులు ఒంప్రకష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 పరీక్షల్లో రోస్టర్ లోపాలు ఉన్నాయని, పరీక్షలో జరిగిన తప్పిదాలను సరిచేసి మరొక సారి గ్రూప్-2 పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. రోస్టర్ లోపాల కారణంగా అనేక మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత పరీక్షా విధానంలో అనేక తప్పిదాలు చోటుచేసుకున్నాయని, వాటిని పరిశీలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. తగిన చర్యలు తీసుకోకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా రోస్టర్ అమలు చేయడం వల్ల, కొంతమంది అర్హత ఉన్న అభ్యర్థులు అన్యాయానికి గురయ్యారని అభిప్రాయ పడ్డారు.ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి ఈ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసి ఎగ్జామ్ రోస్టర్ లో తప్పుకున్న కూడా ఎగ్జామ్ నిర్వహించండి అనడం మా నిరుద్యోగుల జీవితాలతో అడుకోవడమే అవుతుందన్నారు . న్యాయం చేయాల్సిన న్యాయ స్థానమే న్యాయబద్ధంగా తీర్పుని ఇవ్వకుండా స్పష్టత లేకుండా ఎగ్జామ్ నిర్వహించండి అనడం ఎంతవరకు భావ్యం కాదన్నారు. అభ్యర్థుల రోదన పట్టించుకోని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని, ఏపీపీఎస్సీ ఛైర్మన్ పునరాలోచించాలన్నారు.తప్పులను సరిదిద్దకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్-2 పరీక్షలపై స్పష్టత ఇవ్వాలని, కొత్తగా పరీక్ష నిర్వహించి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, జిల్లా నాయకులు శ్రీనివాస్ రాంబాబు, గ్రూప్ టు అభ్యర్థులు నవీన్, ఓంకార్,ఫణి ఈశ్వర్, బాలాజీ, తిరుపతయ్య అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఒంటిపూట బడులు ప్రారంభించాలి

### - పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

### - శ్రీ సత్యసాయి జిల్లా ఏవో నాగరాజు, రామకృష్ణ కి వినతి - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర

కొత్తచెరువు మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఒంటిపూట బడులు ప్రారంభించాలని 10వ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తచెరువులోని డిఈఓ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శేషం మహేంద్ర మాట్లాడుతూ... పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్యసాయి జిల్లాలో ఫిబ్రవరి మాసం నుంచే ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నదన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఒంటిపూట బడులు నిర్వహించాలని డిఈఓ కోరామన్నారు. మార్చి 17వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఇప్పటికే గుర్తించి ఆ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. గత విద్యా సంవత్సరం పరీక్షల సమయంలో కొన్ని ప్రాంతాలలో విద్యార్థులు బెంచీలు లేక కింద కూర్చొని పరీక్ష రాసిన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో ప్రతి రూముల్లోనూ వెలుతురుకు అనుగుణంగా లైట్లు కిటికీలు బాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. ప్రతి రూమ్ లోనూ వాటర్ ఏర్పాటు



చేయాలన్నారు. ప్రతి మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయని వారితో మాట్లాడి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ ఒక నర్స్ లేదా డాక్టర్ను అప్పటికప్పుడు శాస్త్ర చికిత్స చేయడానికి అవసరమైనటువంటి విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి గ్రామీణ పట్టణ ప్రాంతాలకు పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనికి ఏవో నాగరాకు, రామకృష్ణ సానుకూలంగా స్పందించి తక్షణమే ప్రభుత్వానికి ఒంటిపూట బడులు జిల్లాలో ఎండ తీవ్రతను ఎక్కువగా ఉన్నాయని నివేదిక పంపుతామని తెలిపినట్లు మహేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, మహేష్ నాయక్,బన్నీ, కిరణ్, బాను ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో వైయస్ జగన్ ను తిరగకుండా చేసేందుకే భద్రత కుదింపు

### - వైఎస్సార్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత ప్రజల్లో తిరగకుండా చేసేందుకే భద్రత కుదించి కుట్రలు పన్నుతున్నారని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ రైతుల కు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించడానికి వైయస్ జగన్ వెళుతుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇల్లీగల్ యాక్టివిటీస్ కు భద్రత కల్పించలేమని చంద్రబాబు చెప్పడం దుర్మార్గమన్నారు.రైతులను పరామర్శించటం చంద్రబాబు దృష్టి లో ఇల్లీగల్ యాక్టివిటీయా? అని ప్రశ్నించారు.వైఎస్ జగన్ కు భద్రత కల్పించటంలో టీడీపీ కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కావాలనే వైఎస్ జగన్ భద్రతపై చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందన్నారు.మిర్చి రైతులను జగన్ పరామర్శిస్తే తప్పేంటి? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ పాలనలో 24 పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరలు కల్పించిందనీ,రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించటంలో టీడీపీ కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు రాజకీయ విలువలు లేవా? అని ప్రశ్నించారు.ఎ ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శిగా మదన్‌మోహన్‌రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బెడదల మదన్‌మోహన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నందుకు గాను తనకు పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లాలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించేందుకు పాటుపడుతానని తెలిపారు.





# వెల్డన్ రమేష్ హార్టీ కంగ్రాట్స్..

**అంతర్జాతీయ అవార్డు గ్రహీత రమేష్ గౌడ్‌కు సత్కారం**

**అన్ని వర్గాల నుండి వెల్లువెత్తిన శుభాకాంక్షలు**

**ఈ అవార్డుతో మరింత బాధ్యత పెంచింది..**

**వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్-లండన్ సంస్థకు నా కృతజ్ఞతలు**

**మీడియా సమావేశంలో బీసీ నేత రమేష్ గౌడ్**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థ అందించిన ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత చిట్లూరి రమేష్ గౌడ్‌ను పలువురు అభినందించారు. శుక్రవారం నగరంలోని జేఎన్‌టీయూ సమీపాన గల ఆయన నివాసం వద్ద అభినందన సభ ఏర్పాటు చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజా సంఘాలతోపాటు, విద్యార్థి నేతలు, కుల సంఘాల పెద్దలు సైతం ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందిన బీసీ రమేష్ గౌడ్‌ను శుభాకాంక్షలతో ముంచెత్తారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ప్రపంచస్థాయిలో 'అనంత' కీర్తి చాటేలా సేవలందించిన రమేష్ గౌడ్‌ను అభినందనలతో ముంచెత్తారు. అనంతరం మీడియాతో అవార్డు గ్రహీత రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. తన 14 ఏళ్ల సుధీర్ఘ ప్రయాణంలో అసమానతలు లేని సమాజం కోసం ఓ పక్క ఉద్యమిస్తూనే.. మరోపక్క నాకున్న శక్తి సామర్థ్యాలతో అందరికీ అందుబాటులో ఉంటూ.. నిరంతరం ఏదో ఒకవిధంగా సమాజంలో ఏద్కెనా అవసరమైన వారికి తనవంతుగా సహాయ సహకారాలు అందించానన్నారు. తనకు సంబంధించి వ్యక్తిగత జీవితంలో చేసిన సేవా కార్యక్రమాల పట్ల ఏనాడూ మోతాదుకు మించి పబ్లిసిటీ చేసుకోలేదన్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలకు అవార్డులు కానీ, సత్కారాలు కానీ చేసుకోలేదన్నారు. తాను నమ్ముకున్న సిద్ధాంతానికి అనుగుణంగా పబ్లిసిటీ లేకుండా చేసిన సేవా కార్యక్రమాలు చేసినందుకు, ప్రజలను ప్రభావితం చేసే విభాగంలో తనకు ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు రావడం తనకు ఎంతో సంతోషంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సంస్థకు, దుబాయిలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న పలు దేశాల ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ఈ అవార్డు రావడానికి తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. ఏళ్ల తరబడి తన అడుగులో అడుగు వేసుకుంటూ, ఎలాంటి స్వార్థపు నిర్ణయాలు తీసుకోకుండా తనతో నడుస్తున్న నాతోటివారికి, పెద్దలకు రుణపడి ఉంటానన్నారు. తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో తాను క్రియాశీలకంగా పని చేస్తున్నప్పుడు ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజం అభివృద్ధి, సమాజ హితం కోసం పాటుపడుతానని, పెద్దల సహకారంతో మరింత సేవా కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఎస్సీ జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప, ఎమ్మార్పీఎస్ జెన్నే చిరంజీవి, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, అఖిల భారత స్టూడెంట్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, కూర్ని సంఘం నాయకులు మహదేశ్, మత్స్యకారుల సొసైటీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వాల్మీకి నగేష్ తదితరులు మాట్లాడుతూ.. ప్రపంచస్థాయిలో అనంత కీర్తిని ఇనుమడిరపజేసిన బీసీ యంగ్ లీడర్ రమేష్ గౌడ్ అభినందనలు తెలియజేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఓ పక్క ఉద్యమాలు చేస్తూనే.. పేద ప్రజల కోసం తనవంతు సహాయం చేస్తున్న బీసీ రమేష్ గౌడ్ సేవలకు అంతర్జాతీయస్థాయి అవార్డు దక్కడం సంతోషంగా ఉందన్నారు. బడుగుల కోసం చేసిన ఆయన ఉద్యమాల్లో 'మేము సైతం' పాలుపంచుకోవడం గర్వంగా ఉందన్నారు. ఆయన భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు, ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

సమావేశంలో మత్స్యకార సంఘం వెంకటేష్, రేణుకా యల్లప్ప సొసైటీ చైర్మన్ నగేష్, కమిటీ సభ్యులు, కుల సంఘం నాయకులు ఆదినారాయణ గౌడ్, రామ్మోహన్ గౌడ్, లక్ష్మీనరసింహ గౌడ్, శ్యాంకుమార్, మైనార్టీ నాయకులు ఇదయతుల్లా, బీసీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనిల్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి విజయకుమార్, లబ్బే రాఘవ, హేమకిరణ్, తేజ, అచ్యుత్, నరేంద్ర, గణ, రవీంద్ర, వెంకటేష్, దూదు, రఘు, మురళి, సత్యసాయి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నామాల శంకర్, చంద్ర, మల్లికార్జున, ఓబులేసు, కరుణ కుమార్, వరుణ్ వందలాది మంది శ్రేయోభిలాషులు, మిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్యులు మెరుగైన పనితీరును కనపరచాలి

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు
- సేవలను మరింత చేరువ చేయండి
- ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు
- రోగుల పట్ల స్నేహభావాన్ని కలిగి ఉండండి
- అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్యులు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని దాని ద్వారా ప్రభుత్వ నిర్దేశాలను లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు వైద్యులు సిబ్బందితో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఐ విఆర్ఎస్, సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహించిన వివిధ సర్వేలలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు తక్కువ రేటింగ్ లభించిందన్నారు. ప్రజలలో రోగులలో పూర్తిస్థాయిలో భరోసాను కల్పించాల్సిన బాధ్యతను తీసుకోవాలని తెలిపారు. చేసే ప్రతి అంశానికి సంబంధించి పూర్తి బాధ్యతను కలిగి ఉండాలని తెలిపారు. రోగులను మర్యాదపూర్వకంగా పలకరించడం వారితో సఖ్యతగా మెలగడం ప్రధాన విధిగా భావించాలన్నారు. రోగులను విసుక్కోవడం ద్వారా తలెత్తే అనేక ఇబ్బందులను అధిగమించేందుకు వైద్యులు సిద్ధం కావాలన్నారు. వాటిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. తద్వారా వారు తీసుకునే ఫలితాలు వైద్యులకు ఇబ్బందికరంగా ఉంటాయన్నారు. దీంతో తప్పనిసరిగా ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రేటింగ్ లో ప్రథమ ద్వితీయ స్థానాలకు చేరుకునేందుకు అందరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని సన్మానించిన ముస్లింలు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : జమ్మలమడుగు నుండి పుట్టపర్తి వెళుతున్న జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డిని మార్గమధ్య లోని ముదిగుబ్బ మండల కేంద్రంలో ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖలందర్ స్వగృహంలో ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ముస్లింలకు అత్యంత పవిత్ర మైన రోజు శుక్రవారం అని, అతిథిగా ఆది నారాయణ రెడ్డి రావడం తమ అదృ ష్టమని, తమ సన్మా నాన్ని స్వీకరించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా మని ఖలందర్ పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి, రక్షణ, హక్కుల పరిరక్షణకు కేంద్రంలోని, రాష్ట్రం లోని కూటమి ప్రభు త్వాలు కృషి చేస్తున్నాయని, అపోహలు వీడి అందరూ ఐక్యంగా దేశ సమగ్ర అభివృద్ధికి పాటుపడుదామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలిపారు. ముస్లిం మైనార్టీలు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించడానికి తన వంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు, వీరితోపాటు వచ్చిన ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంటేరు శ్రీనివాసులు రెడ్డిని ముస్లింలు ఈ సంద ర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘం నాయకులు హైదర వలి, నిస్సార్, షబ్బీర్, డాక్టర్ భాష, ఫిరోజ్, బాబావాలి. ఫిరోజ్, ముస్తాక్, ముబారక్, తాజ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి ప్రవేశ పరీక్ష పీజీసెట్‌ను రద్దు చేయాలి..

- యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని కాపాడాలి..
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్, అనంతపురం జిల్లా కార్యదర్శి పరమేష్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి పిజిసేట్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి యూనివర్సిటీల వారి ప్రవేశాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ.. ఉన్నతి విద్యా మండలి కార్యాలయం వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తదనంతరం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్న కుమార్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పీజీసెట్ ను యూనివర్శిటీ పరిధిలో ప్రవేశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని ఎన్నికల్లో హామీ ఇచ్చి మరల ఉమ్మడి ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వడం తగదని అన్నారు. 2021 సంవత్సరం వరకు పీజీసెట్ ల నిర్వహణ యూనివర్సిటీల పరిధిలో ఉండేదని, జాతీయ విద్యావిధానం ముసుగులో భాగంగా పీజీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించడం ప్రారంభించారన్నారు. దీని ప్రభావంగా రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో దాదాపు 40 శాతం అడ్మిషన్స్ తగ్గాయని వాపోయారు. విద్యార్థులు తగ్గారనే నెపంతో కోర్సులు రద్దు చేయడం లేదా మెర్జ్ చేయడం లాంటివి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం,కృష్ణా, ద్రావిడ, ఆంధ్రా యూనివర్సిటీల్లో చూసామని అన్నారు. ఇప్పటికే విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేక విలవిలలాడుతున్నాయని అన్నారు. విద్యార్థులు తగ్గిపోయి ప్రొఫెసర్లు లేకపోవడం యూనివర్సిటీల్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం గత విధానాల్ని కొనసాగిస్తూ ఉన్నతి విద్యకు విద్యార్థులను దూరం చేస్తున్నారని అన్నారు. వెంటనే ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసీ విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకొని కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు రంగప్ప, బంగి శివ, నాయకులు ప్రణీత, శ్రీను మాధవ్, భీమేష్, షణ్ముఖ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# ఎస్వీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని జీసస్ నగర్ లో ఉన్న ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర రెడ్డి హాజరై మాట్లాడుతూ భాష అనేది మనం తరతరాలుగా కలిసి ఉమ్మడిగా జీవిస్తున్నామని తెలియపరుస్తుందన్నారు. భాష అనగా తరతరాలుగా ఉమ్మడిగా జీవిస్తున్న మనుషులు పని సందర్భంలో, పంపకాల సందర్భంలో, సంతోషాల సందర్భంలో, గొడవల సందర్భంలో, భావోద్వేగ సందర్భంలో అరుపులు, ఒకే భాష మాట్లాడే వారు తరతరాలుగా కలిసి జీవిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ఎ. వి. ప్రసాద్ మాట్లాడుతూ పరిణామ క్రమంలో ఇప్పటికి బ్రతికున్న భాష తెలియజేస్తున్నది ఏమంటే ఏ జాతి(ఒకే బాషా మాట్లాడే మానవ సమాజం) అయితే వారి జీవనానికి అభివృద్ధి చెందిన చెందుతున్న పరికరాలను ఉపయోగిస్తున్నాయో అవి మాత్రమే మనుగడలో ఉత్తేజకరంగా ఉన్నాయి. అలా లేని భాషలు కార్యక్రమంలో కృషించి పోవడం, మసకబారడం, ఉనికిలో లేకుండా పోవడం జరిగాయని తెలియజేసారు .తెలుగు అధ్యాపకులు డా. ఇ. మురళీధర రావు మాట్లాడుతూ భవిష్యత్తులో భాష మారడం ఉండాలంటే అధునాతన పరికరాలు ఉపయోగించే జాతిగా ఉండాలి. అలాంటి జాతులతో అనుసంధానం కలిగి ఉండాలి. మాతృభాషను కాపాడుకోవాలంటే అధునాతన పరికరాలతో మమేకం కావడం, అలాంటి భాషలతో అనుసంధానం కావడం మాత్రమే మార్గం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. టి. శ్రీనివాసులు,ఏవో .శ్రీనాథ్,జి. రాకేష్,సంస్కృత అధ్యాపకులు డా. ఎ. అదెప్ప ఇతర అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బొలెరో బోల్తా -మహిళా కూలీలకు గాయాలు





పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలోని 44వ జాతీయ రహదారి పెన్నావంతెన సమీ పాన శుక్రవారం సాయంత్రం బొలేరో వాహనం బోల్తా పడడంతో మహిళా కూలీలకు గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు... శింగనమల మండలం నాగులగుడ్డం తండాకు చెందిన 11 మంది కూలీలు సపోటా పండ్లు పీకేందుకు పామిడి కొండాపురం గ్రామానికి వెళ్లారు. పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా బొలేరో వాహనం డ్రైవర్ అజాగ్రత్తతో డివైడర్కు ఢీ కొని బోల్తా పడింద న్నారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను 108 వాహనం, హైవే అంబులెన్స్లో పామిడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రామక్క, శంకరమ్మ, సోనియాబాయి నీలవేణి, శారదబాయి, గీతాబాయి గాయపడిన వారిలో ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# టీడీపీ నాయకుడు మృతి

పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలోని 13వ వార్డు టీడీపీ సీనియర్ నాయకులు వడుగూరు బాషా శుక్రవారం మృతి చెందారు. గత కొంతకాలంగా తీవ్ర ఆనారోగ్యం తో బాధపడుతున్నట్లు తెలిసింది. అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. మృతదేహానికి పూలమాల వేసి తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# రెండవ రోజు కొనసాగిన ఇంటర్వ్యూలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బిసి, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, కాపు, క్షత్రియ, వైశ్య, కుమ్మర శాలివాహన కులస్తులకు ఆయా కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి, జనరిక్ మెడికల్ షాప్ లో ఏర్పాటుకు సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అనంతపురం రూరల్ మండలంలోని పలు గ్రామపంచాయతీల ప్రజలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివాకర్ బాబు, ఆయా బ్యాంక్ అధికారుల సమక్షంలో రెండో రోజు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూకు హాజరైన దరఖాస్తుదారుల ధ్రువపత్రాలను పరిశీలించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వెంకట్ నాయుడు , పంచాయతీ కార్యదర్శులు హిదయాతుల్లా, అశోక్ బాబు, ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



తనకల్లు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని టమోటా రైతులు ఆదుకోవాలని ఉద్దేశ్యంతో టమో టాకు గిట్టుబాటు ధర ఇవ్వడంతోపాటు ప్రభుత్వమే ఇతర రాష్ట్రాలకు, రైతు బజార్లకు కొనుగోలు చేసే విధానాన్ని అమలు చేసి రైతు పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవ సాయ శాఖ మంత్రి అచ్చమనాయుడుకు కృతజ్ఞతలు తెలి పారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదే శాల మేరకు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడు తూ దేశానికి రైతే వెన్నెముకని రైతు బాగుంటే అటు దేశము ఇటు రాష్ట్ర ము బాగుంటుందని ఉద్దేశ్యంతో రైతులు పండించిన టమో టాలు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతుండడంతో కూటమి ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు రైతు బజార్లకు సరఫరా చేయాలని ఆదేశాల అందించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యా ప్తంగా 1000 కింటాల టమోటా ను కొన్ని జిల్లాల నుంచి స్వీకరించి రైతు బజార్లకు అమ్మకం చేపట్టడం జరిగిందన్నారు. ఇంకా రైతుల దగ్గర నిల్వ ఉన్న టమోటాలను ప్రాసెసింగ్ యూనిట్లకు పంపి గిట్టుబాటు ధర కల్పించే విధంగా వ్యవసాయ శాఖ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కన్వీనర్ తోట సరోజమ్మ, సీనియర్ నాయకులు దేశాయ్ ప్రభాకర్ రెడ్డి, మా భాష, దస్తగిరి, పీజీ మల్లికార్జున, అరటికాయల రవి, వాల్మీకి అశోక్, కిషోర్, దేగానివారిపల్లి శంకర్ నాయుడు, గుడిపల్లి రెడ్డప్ప రెడ్డి, షఫీ, ఫకీర్ సాబ్, ఓబులేసు, చంద్రప్ప రెడ్డి శేఖర, రమ ణారెడ్డి, రమణమ్మ మహిళలు తదిత రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అధికారులతో ఎమ్మెల్యే కందికుంట సమీక్ష సమావేశం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కదిరి ఏరియా ఆసుపత్రికి అభివృద్ధి పై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను సూపరిండెంట్ డాక్టర్ హుస్సేన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కందికుంట స్పందిస్తూ ప్రస్తుతం ఆసుపత్రి నందు నిర్మాణ దశలో ఉన్న భవనం పనులు పునఃప్రారంభం చేసి పది మండలాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స లు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు వారి సహాయకుల కోసం ఆసుపత్రి నందు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే ప్రహరీ గోడలు నిర్మించి రోగులకు అవసరం లేకుండా చర్ల చేపడతామన్నారు. అలాగే మున్సిపల్ శాఖ పై సైతం ఎమ్మెల్యే పలు అధికారులకు సూచనలు చేశారు. ఆపై పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. వేసవి దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఇక్కడ తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే తాను మండలం లో పర్యటిస్తున్న సమయంలో నీటి సమస్య ఉందని ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే ఆ శాఖ అధికారులపై చర్యలు పడతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్, పిఆర్ ఇంజనీర్లు, వైద్యులు డాక్టర్ శంకర్, ఆసుపత్రి కమిటీ సభ్యులు రెడ్డి భాషా,కేశవరెడ్డి, లక్ష్మణ, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను, విశ్వవిద్యాలయాలను కాపాడుకుందాం..

## - ఉమ్మడి ప్రవేశ పరీక్షలను రద్దు చేయాలి - ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలోని స్థానిక ఆర్ట్స్ కళాశాల నుండి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసా జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, వైఎస్ఆర్ఎస్ యు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ అశోక్ ,ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, యన్ వి ఐ వి రాష్ట్ర అధ్యక్షులు రామన్న పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్నటువంటి ఉమ్మడి ప్రవేశ పరీక్షలో భాగంగా ముఖ్యంగా విశ్వవిద్యాలయాలకు శాపంగా మారినటువంటి ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షలను రద్దు చేయకుంటే రానున్న రోజుల్లో విశ్వవిద్యాలయాలు పూర్తిగా నిర్వీరమవుతాయంటూ వాపోయారు. ఇప్పటికే అనేక విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు చేరక విభాగాలని రద్దు చేసుకుంటూ పోవడాన్ని సూచించారు. ఇలా విశ్వవిద్యాలయాలు విభాగాల రద్దు చేసుకుంటూ పోతే రానున్న రోజుల్లో విశ్వవిద్యాలయాన్ని మూసివేయాల్సి వస్తుందంటు మండిపడ్డారు. ముఖ్యంగా ఏదైతే నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా రాష్ట్రాలపై నిర్బంధంగా అమలు చేస్తున్నటువంటి నూతన జాతీయ విద్య విధానంలో భాగమే ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామంటూ హెచ్చరించారు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎన్నికల సమయంలో తన పాదయాత్రలో భాగంగా అనేక సందర్భాల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను, జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామంటూ అనేక సందర్భాల్లో మాట ఇవ్వడం జరిగింది రానున్న రోజుల్లో అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వం దిగొచ్చేంత వరకు ఉద్యమాన్ని ముందుకు సాగిస్తామంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు వేమన ,జిల్లా కార్యదర్శి ,బాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మంజునాథ్ ,సమీర్ ,నాని తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: నగరంలో ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న సంఘటనలో అనంతపురం నగర శివారులోని నరస నాయుని కుంట గ్రామానికి చెందిన బాలమ్మ అనే మహిళకు గాయాలయ్యాయి. తన భర్తతో కలిసి అనంతపురంకు వస్తుండగా ఒక్కసారిగా వేగంగా వచ్చిన ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ వీరనారాయణ స్వామి ఉత్సవాల ఏర్పాట్లు సిద్ధం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలం లోని సంకేపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 27 వ తేదీన పరు షమాండ్లలలో జరిగే శ్రీ వీరనారాయణ స్వామి ఉత్సవాల ఏర్పాట్లను మండల ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినా రాయణ యాదవ్ పరిశీలించారు. ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకూ డదనే ఉద్దేశంతో భక్తుల నిత్య అవ సరాల కొరకు త్రాగు నీరు ట్యాంకులు, స్నానపు గదులు, విద్యుత్ లైట్లు, పరి సరాల పరిశుభ్ర త ,.ప్రతి ఒక్క సదుపాయం అందించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, భాస్కర్, రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంతర్జాతీయ అవార్డు అందుకున్న బీసీ రమేష్ గౌడ్‌కు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ అవార్డు అందుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, బిసి నాయకులు బీసీ రమేష్ గౌడ్ ను శుక్రవారం ఆయన నివాసంలో గిరిజన ప్రజా సమస్య జాతీయ కమిటీ తరఫున శాలువా, పూల బొకే లతో సత్కరించారు. ఇలాంటి అవార్డులో మరెన్నో రమేష్ గౌడ్ ,బడుగు బలహీన వర్గాల కోసం తను ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ పేదల కుటుంబాలకు బాసటగా నిలుస్తూ, ఎంతోమందికి స్ఫూర్తిదాయకునిగా నిలుస్తున్న బీసీ రమేష్ గౌడ్ కు మా వంతు గిరిజన ప్రజా సమాఖ్య తరఫున ఘనంగా సన్మానించినట్లు తెలిపారు.భవిష్యత్తులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మనసారా కోరుకుంటూ అలాగే అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఆశీస్సులు అండదండలు రమేష్ గౌడ్ పైన చూపిస్తారని మనస్ఫూర్తిగా కోరారు.కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు నారాయణస్వామి పాల్గొన్నారు

## వృద్ధాశ్రమానికి వస్తువులు వితరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : లిఅనంతపురం 3వ రోడ్డు లో నివసిస్తున్న శ్రీమతి భాగ్యలక్ష్మి ఇటివల మృతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం ఆమె మనవళ్ళు నాగ తేజ, రామ్ ప్రనీత్, నాగ ప్రమోద్ సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ అభ్యర్థన మేరకు ఆమె యొక్క వైకుంట సమారాధన లో కొంత ఖర్చును తగ్గించి గౌట్కురు లోని ఆనంద నిలయం(బెరక వృద్ధాశ్రమనికి) ఒక దీవాన్ కాట్, రెండు వాకేర్స్, బెడ్డు, ఒక గ్రైన్డార్, బాతింగ్ చైర్, ఫుట్ రెస్ట్, మొదలగునవి దాదాపు 20 వేలుకు పైగా విలువ చేసే వస్తువులను ఈ దినం సాయి ట్రస్ట్ కు అందచేసారు. అంతే కాకుండా అక్కడ ఉన్న వృద్ధుల మందుల కొరకు రూ.2000/- ఆర్థిక సాయం చేసారని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు. సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో కానీ పెంచి పెద్ద చేసి విద్య బుద్దులు చేపించి వారి అభ్యునతికి కృషి చేస్తున్న తల్లి తండ్రులను నిర్లక్ష్యం తెసుతున్న ఈ తరుణం లో భాగ్యలక్ష్మి మనవళ్ళు నాగ తేజ, రామ్ ప్రనీత్, నాగ ప్రమోద్ ముగ్గురు సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్ ఈ విధంగా వృద్ధాశ్రమానికి సహాయం చేయడం అభినందనీయమని వారికి సాయి ట్రస్ట్ తరుపున కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ నాయక్, రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి

### - కౌన్సిలర్ కోట సుశీలమ్మ




తాడిపత్రి మేజర్ న్యూస్: సీజనల్ వ్యాధులు ప్రజల అప్రమత్తంగా ఉండాలని 4వ వార్డు కౌన్సిలర్ కోట సుశీలమ్మ అన్నారు. పట్టణంలోని సంజీవ్ నగర్ లోసీజనల్ వ్యాధులు, దోమలను నివారించేందుకు 4వ వార్డులో శుక్ర వారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి శుభ్రతతో పాటు, చుట్టూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కోట లక్ష్మీరెడ్డి, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బీసీలందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

### - బీసీ కార్పొరేషన్ ఈడీ కు విజ్ఞప్తి



నంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అర్హులైన బీసీల అందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలని బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం కు ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీలకు సబ్సిడీ లోన్లు ఇస్తున్నామని ఆర్భాటంగా చెప్పుకుంటున్నారన్నారు. విడుదల చేసిన లోన్లు వందల్లో ఉన్నాయని ఆన్లైన్లో అప్లై చేసిన వారు వేలల్లో ఉన్నారన్నారు. ఇప్పటికే అధికార పార్టీ కనుసనల్లో బీసీ కార్పొరేషన్ నడుస్తుందని ప్రచారం జరుగుతోందన్నారు. నిన్నటి నుండి ప్రారంభమైన ఇంటర్వ్యూ ప్రాంగణాల్లో కూడా అధికార పార్టీ వారు పెత్తనం చేస్తున్నారన్నారు. ఈ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన తతంగాన్ని అధికారి పార్టీ నాయకులకు అప్పజెప్పడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా బీసీ కార్పొరేషన్ అధికారుల సమక్షం లో నడపాలని కోరుతున్నామన్నారు. అర్హులైన బి సి అభ్యర్థులకు ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేతి వృత్తిదారుల సమాఖ్య కార్యదర్శి సివిహరి కృష్ణ, జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ బద్దలాపురం నరసింహులు నగర అధ్యక్షులు కార్యదర్శి భూషణ, వీరాంజి,నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు గోవిందరాజులు, సహాయ కార్యదర్శి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి..

### - సిపిఐ నియోజ వర్గ కార్యదర్శి ముసుగు మధు



తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండలంలోనీ పిన్నిధరీ గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా సిపిఐ చేతి వృత్తుదారుల సంఘం అధ్యక్షుడు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, హాజరు కావడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు యేసు వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాస స్థలము ఇస్తామని అలాగే ఇండ్లు నిర్మించుకోవడానికి 5,00000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తాదని కూటమి ప్రభుత్వము అధికారంలోకి రావడానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కొంత గడువు ఇచ్చిన పేదల పట్ల నిర్లక్ష్యంగా ప్రభుత్వము వ్యవహరిస్తున్నందున సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని పేదల నుంచి అర్జీలు జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ నందు ఇవ్వడానికి సిపిఐ దరఖావీటన్నింటిని మార్చి మూడవ తేదీ పుట్టపర్తిలో కలెక్టరేట్ నందు అందజేయడానికి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నందున పేదల నివాస స్థలానికి కూటమి ప్రభుత్వము చెప్పిన మాట ప్రకారము నివాస స్థలాలు కొనడానికి ప్రత్యేకంగా ఇల్లు నిర్మించుకోవడానికి నిధులు ప్రత్యేకంగా కేటాయించాలని ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా సూచనలు చేస్తున్నామని వారు బడ్జెట్లో ఇంటి పట్టాల కోసం ఇంటి నిర్మాణాల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీల కోసం ముందు జాగ్రత్తగా బడ్జెట్ కేటాయింపులు జరిగితే వారి యొక్క మాట ప్రకారం పేదలకు నివాస స్థల మంజూరు చేయటానికి సులభం అవుతుందని తెలిపారు, ప్రభుత్వము మా యొక్క సలహాలు సూచనలు పాటిస్తే వారు చెప్పిన మాట నెరవేర్చటానికి వీలుగా ఉంటుందని లేదంటే ప్రభుత్వం చెప్పిన ప్రకారము పేదలకు చెప్పిన మాట నెరవేర్చకపోతే పేదలతో కలిసి పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బత్తలపల్లి మండల సిపిఐ కార్యదర్శి బండల వెంకటేష్, తాడిమర్రి వ్యవసాయ కార్మిక సంఘంకార్యదర్శి లక్ష్మీనారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణ,సన్న పెద్దన్న, నారాయణ,అనుబంధ సంస్థలు నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు కష్టం వస్తే ఆదుకునే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం

### - జగన్ రెడ్డిలా షోలు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాదు
### - టమోటా కొనుగోళ్లపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం
### - జిల్లా రైతుల తరుపున సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రైతులకు కష్టం ఉందంటే అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో టమోటా పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వమే పంట కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో వేలాది మంది రైతులు టమోటా పంట సాగు చేస్తుంటారని ధరలు బాగా ఉన్నప్పుడు ఎంత లాభం వస్తుందో ధరలు లేకపోతే రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతింటారన్నారు. ఈ పరిస్థితులను తాను దశాబ్ధకాలంగా చూస్తున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గతంలో ప్రభుత్వం మార్కెట్లో ధరలు నియంత్రణ కోసం ప్రయత్నం చేసిన సందర్భాలు చూశామని.. కానీ తొలిసారి ప్రభుత్వమే పంటను కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం టమోటా ధరలు పడిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం కిలో 8రూపాయల చొప్పున కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ పంటను రైతు బజార్లకు తరలించి సామాన్యులకు తక్కువ ధరకే విక్రయించేలా ప్రణాళికలు చేసిందన్నారు. అంతే కాకుండా ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ఎగుమతి చేసేందుకు కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని పథకాల ద్వారా టమోటా కొరత ఉన్న ఇతర రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో విక్రయించడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించినట్టు వివరించారు. దీని వలన రైతులకు కిలో టమోటా సుమారు 10 నుంచి 15 రూపాయల వరకు రైతులకు అందుతోందన్నారు. అంతే కాకుండా టమోటా ప్రాసెసింగ్ యూనిట్లకు కూడా తరలించి రైతులకు గిట్టుబాటు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతుల విషయంలో జగన్ రెడ్డి డ్రామాలు చేసినట్టు మా ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాదని ఆయన ఆలోచన అంతా రైతులకు ఏవిధంగా మేలు చేయాలన్న విధంగానే ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# సూపర్ సిక్స్ అమలుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సూపర్ సిక్స్ అమలుపై ధ్యాస పెట్టాలని, పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని త్వరలో చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యే సీట్లు మెజార్టీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని నెరవేర్చకుండా కాలయాపన చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలు పై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి అర్హులైన పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో చేపట్టాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల బదులు ఐరన్ సిమెంటు, ధరలు పెరగడంతో రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. అనంతపురం జిల్లాలో పంట నష్టపరిహారం అంచనా వేసి రైతులకు పరిహారం త్వరలో అందించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న రైతులకు పెట్టుబడి సాయం కింద సహాయం, విద్యార్థులకు తల్లికి వందనం పథకం కింద అందించే లబ్ధి పై కాలయాపన చేస్తున్నారన్నారు. జిల్లాలో ముఖ్యంగా హంద్రీనీవా కాలవను వెడల్పు చేయాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వంత పాడుతుందన్నారు. అమెరికాలో ఎఫ్బి ఐ నమోదు చేసిన కేసులో ఆదాని, జగన్ లంచం వ్యవహారం బయటపడిందని రూ.1,750 కోట్ల లంచం తీసుకుని ఆంధ్రప్రదేశ్లో విద్యుత్ సంస్కరణలు అమలు చేయడానికి జగన్ చేసిన నిర్వాకాన్ని మోది వెనకేసుకు రావడం చూస్తుంటే ఆదానికి, మోదీ బినామీ అని తెలుస్తోందన్నారు. 25 సంవత్సరాల పాటు ప్రజల్ని విద్యుత్ ఛార్జీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో పరిపాలనలో సాగుతున్న కూటమి ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకొని పాలించాలని డిమాండ్ చేశారు.

# మరణించిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలి..

## – మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈ రోజు అనంతపురము నగరపాలక సంస్థ 5 వ సర్కిల్ నందు నిరసన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ పనిచేస్తూ మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని గత సంవత్సరం నుండి అడుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు,ప్రభుత్వాలు మారిన ప్రతిసారి కొత్త విధానాలు తీసుకువచ్చి మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు ,పర్మినెంట్ చేయాలన్న ప్రధానమైన సమస్యని పట్టించుకోవడం లేదన్నారు,అవుట్సోర్సింగ్ కార్మికులుగా విధుల్లో చేరి అవుట్సోర్సింగ్ కార్మికులుగానే రిటైర్మెంట్ అవుతున్నారన్నారు,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు,15 సం,ల్లో జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచకపోవడం వలన పనివత్తిడి పెరిగిపోయిందన్నారు,కార్మికులకు అవసరమైన పనిముట్లు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా సమితి సభ్యులు శివకృష్ణ,నాగేంద్ర బాబు, తిరుమలయ్య,ఎర్రప్ప,దేవమ్మ,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : యూనివర్సిటీ ఉద్యోగులకు జనవరి నెల జీతం రాకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల లో జాప్యం వల్ల యూనివర్సిటీ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ లు మంజూరు కాలేదని, 8 యూనివర్సిటీలు నిధుల కోసం పంపిన ప్రతిపాదనలు ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉండడం వల్ల జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో యూనివర్సిటీ లు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూనివర్సిటీ లకు నిధులు విడుదల కు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# శివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు

తాడిమర్రి మేజర్ న్యూస్ : చిల్లవారిపల్లి కాటి కోటేశ్వర స్వామి క్షేత్రంలో శివరాత్రి పర్వదినాన జరిగే జాతరకు విస్తృతంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి పోలీసులుఅధికారులు. స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులు ఎటువంటి ఘర్షణలకు పాల్పడకుండా వెళ్లాలని కోరారు. గత అనుభవాల దృష్ట్యా ఇరవర్గాలకు చెందిన 50 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా ఘర్షణలు దిగితే అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. శివరాత్రి పర్వదినాన్ని ప్రజలందరూ సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు

**శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా అనంతపురం మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో వెలసిన కాశీ విశ్వేశ్వరుడు శుక్రవారం శేష వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేకువజాము నుండి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు.**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**



### ఏళ్ల తరబడి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నాం....

# ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

## – జిల్లా కలెక్టర్ కు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు విజ్ఞప్తి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీల పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మండల పక్కిరప్ప సోమవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పక్కిరప్ప మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ లో సర్వే నెం:-194/ 8 లో మూడెకరాలు పట్టా లేని ప్రభుత్వ స్థలంలో అనేకమంది పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి ఇంతవరకు ఇల్లు పట్టాలు మంజూరు చేయలేదని, అందరూ పేద ప్రజలేనని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



పామిడి, మేజర్ న్యూస్ పట్టణంలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు రామ్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ భాషలలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలు, సాంస్కృతిక పోటీలు, పాటలు, క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రామ్ కుమార్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ పత్రా. శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ ఆర్థిక సహాయం

**మృతుని కుటుంబానికి అండగా ఉండాలి రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కేశవాపురం గ్రామంలో జై భీమ్రావు భారత్ పార్టీ జిల్లా కోకన్వీనర్ సుపాదం వల్ల చిన్నాన్న మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు కేశవాపురం గ్రామానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి దహన సంస్కారాల కోసం 5000 రూ.ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి తమ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జై భీమ్రావు భారత్ పార్టీ రాష్ట్ర సెక్రెటరీ గట్టు రామాంజనేయులు, జిల్లా కోకన్వీనర్ సుపాదం, హరి, ఈశ్వరయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.








## యూఐ కేసులు తగ్గించండి ... ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచండి

### - సైబర్ నేరాల అవగాహనకు ప్రాధాన్యత ఇవ్వండి...

### - రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయండి

### - నెలవారీ నేర సమీక్షా సమావేశం - జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. అనంతపురం రూరల్ సబ్ డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు మరియు ఇతర కేసుల నమోదు, ఛేధనల గురించి పోలీస్ స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, %జణ% ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించి, ప్రజాజీవన విధానంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడం మన భాధ్యత అని తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండీ ఇచ్చే ఆదేశాలు, కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలి. ఆయా పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో స్నేహభావంతో సహాయకారిగా మెలిగినప్పుడే పోలీసులు పట్ల సదాభిప్రాయం ఏర్పడి విశ్వాసం పెరుగుతుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి. ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించండి.

## డివిజన్ పరిధిలోని రీసర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆర్డీవోలు మీ డివిజన్ పరిధిలో రీసర్వేపై ప్రత్యేక సమావేశం నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో రి సర్వే పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవోలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలని,సంబంధిత రైతుతోపాటు, చుట్టుప్రక్కల రైతులను కూడా పిలవాలని సూచించారు. సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటలకు రీ సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని ఏడి సర్వే ఆదేశించారు. రీసర్వే సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని, రీసర్వేను సక్రమంగా చేయాలన్నారు. రీసర్వే పూర్తయిన తర్వాత అందరు ఆర్డివో లు రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు.

## పి4 సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: సున్నా పేదరికమే లక్ష్యంగా గ్రామాలలో/ వార్డు సచివాలయ సిబ్బందిచే పి4 సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని శ్రీ సత్య సాయిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సచివాల సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ టీఎస్ చేతన్ పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు లోని ప్రశాంతి గ్రామంలో పి4 సర్వే ప్రక్రియను పరిశీలించారు. 9 వ క్లస్టర్ లో ఉన్న లీలావతి, రూప, ఓబులేసు, ఇల్లు నందు పి4 సర్వే పరిశీలించారు. అద్దె ఇంట్లో ఉన్నారా, పెన్షన్ పొందుతున్నారా, మీ ఇంటి యందు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగస్తులు ఉన్నారా, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్నారా, ఆధార్ కార్డు ఉన్నదా, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతున్నారా లేదా, మీ పేరు పైన విద్యుత్ సౌకర్యం మీ ఇంటికి ఉన్నదా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, ఆర్ ఐ , సిపిఓ విజయ్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి న్యాయం చేయరా?

### - సర్వే చేయమని వేడుకున్నా కనికరం లేదా? - క్రిష్ణమూర్తి హత్యకు కారణం మీరే కాదా?

### - తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

బొమ్మనహాళ్, మేజర్ న్యూస్: భూ సమస్య ఉంది సర్వే చేయమని చలానా కట్టి 6 నెలలు గడిచినా రెవెన్యూ అధికారులు సర్వే చేయలేదు. వారి నిర్లక్ష్యం వల్ల గత నవంబర్ లో బొమ్మనహాళ్ మండలం చంద్రగిరి గ్రామంలో క్రిష్ణ మూర్తి హత్యగావింపబడ్డాడు. ఆ హృదయవిదారకరమైన ఘటనతో కుటుంబం కోలుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత భూమి సర్వే చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నా తహసీల్దార్ కు కనికరం కలుగలేదు. క్రిష్ణమూర్తి హత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు ఆ కుటుంబంలో మరో ప్రాణం పోతేగాని న్యాయం చేయరా? అంటూ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయం ముందు బాధిత కుటుంబసభ్యులు, బీఎస్పీ కార్యకర్తలతో కలిసి శుక్రవారం చేసిన ధర్నాలో రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు కార్యాలయం ముందు బైఠాయించి తహసీల్దార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ 21వ తేదీన సర్వే చేస్తానని చెప్పిన తహసీల్దార్ మునివేలు, లాయర్ నోటీసును బూచీగా చూపి సేర్వే చేయకుండా



వాయిదా వేశాడు. అందుకే ధర్నా చేపట్టాము. భూమి సర్వే చేసి సమస్య పరిష్కరించాలని కోరితే తహసీల్దార్ మాత్రం మీనమేషాలు లెక్కించడం వెనుక ఉన్న అంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే వదిలే ప్రశక్తే లేదన్నారు. మహిళలను క్షోభకు గురిచేస్తే సహించేది లేదని విరుచుకుపడ్డారు. తహసీల్దార్ న్యాయం చేసేంత వరకు కదిలేది లేదని భీష్మించారు. మృతుడి మరదలు శ్రీదేవి మాట్లాడుతూ సర్వే చేయమని చలానా కట్టినా రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించక పోవడంతోనే మా బావ హత్యగావిం పబడ్డాడని రోదించారు. పలుమార్లు అభ్యర్థిస్తున్నా మాకు న్యాయం చేయడం లేదని ఆమె కన్నీటి పర్యంతమైంది. ఈ సమస్యను తహసీల్దార్ పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులంతా, బీఎస్పీ పార్టీతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు చంద్రమహేష్ గుప్తా అధికారుల ను హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మునివేలు తన చాంబర్ నుండి బయటకు వచ్చి, వారికి జరిగిన పరిణామాల గురించి వివరించిన అనంతరం, సర్వే చేసి, సమస్య పరిష్కారం చేయడానికి వారం రోజులు గడువు కోరారు. దీంతో శాంతించిన బీఎస్పీ నాయకులు ఇచ్చిన గడువులోగా సర్వే చేసి, సమస్య పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కార్యదర్శి కృష్ణ, ఉరవకొండ ఇంచార్జి ప్రభాకర్ తో పాటు శ్రీదేవి కుటుంబసభ్యులు, బంధువులు, బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సమస్యలను పరిష్కారం చేయాలి - ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో లాంగ్ పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సాధించడంతో పాటు, జిల్లాలో నేరాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని జిల్లా ఎస్పీ వి రత్న పోలీస్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ డివిజన్ వారీగా డీఎస్పీలు సిఐలు, ఎస్సైలతో జిల్లాలోని లాంగ్ పెండింగ్ కేసులతో పాటు, ముఖ్యమైన కేసులపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, లోక్అదాలత్ గురించి ఆయా సబ్ డివిజన్ వారిగా ఆరా తీశారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాడీ అపెన్స్ ప్రాపర్టీ అపెన్స్, క్రైమ్ ఎగనెస్ట్ ఉమెన్ లపై ప్రత్యేక దృష్టి సాధించడంతోపాటు , రోడ్డు ప్రమాదాలు నివారణ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టల్లో, పాఠశాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా హాస్టల్లో మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయో పరిశీలి వాటిని గుర్తించాలన్నారు.

జిల్లాలో ఉన్న శివ క్షేత్రాలలో శివరాత్రి వేడుకలకు బందోబస్తు పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పరిష్కార వేదిక వచ్చే ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మహిళా పోలీసులు గ్రామాలకు సందర్శించి సమస్యలు గుర్తించాలన్నారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ కు వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డ్రోన్ సిసి కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయా వెంటనే తెలుసుకోవాలన్నారు. బీట్స్ , పెట్రోలింగ్, ఎన్ బి డబ్ల్యూ, పోలీస్ స్టేషన్లో తనిఖీలు, బందోబస్తు విధులు కేసుల ఇన్వెస్టిగేషన్ వంటి వాటిపై ఎప్పటికప్పుడు పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, పిఓసిఎస్ఓ కేసులలో 60 రోజులలోపు ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలన్నారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు సిసిటిఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎటువంటి తగాదాలు, నేరాలు జరగకుండా చూడాలన్నారు. గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై దృష్టి సారించాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దృష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన,తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ స్పాట్స్ సందర్శించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ జిల్లాలో నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన 67 మంది పోలీస్ అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రత్న ప్రశంస పత్రాలు అందజేశారు. ధర్మవరం సబ్ డివిజన్లో మహిళలు చిన్నారుల ప్రధానమైన కేసులలో టెక్నాలజీని ఉపయోగించి వారిని కాపాడడంలో ప్రతిభ కనబరిచిన డి.ఎస్.పి సీఐ ఎస్ఐలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఇదే స్పూర్తితో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళలు చిన్నారుల పట్ల ఫిర్యాదులు వచ్చిన వెంటనే తక్షణమే స్పందించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు డీఎస్పీలు విజయకుమార్, మహేష్, హేమంత్ కుమార్, ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, డి టి ఆర్ బి సి ఐ సతీష్ ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్






# హరీష్ పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో వున్న హరీష్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ యం. యస్. కిరణ్ ఆధ్వ ర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇతర భాషలను నేర్చుకో వడంలో తప్పులేదని, అయితే వాటి ప్రభావం మాతృభాషపై పడకుండా చూసు కోవాలని, మాతృ భాషను పరిరక్షించు కోవాలన్నారు. ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే అంత ర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. “దేశ భాషలందు తెలుగు లెస్స” అని శ్రీకృష్ణదేవరాయలు చెప్పారని, తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పతనం ఇక ఏ భాషలోనూ లేదని చాలా మంది కవులు తెలియజేశారన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి ప్రపంచంలో దేశాల మధ్య, దేశ ప్రజల మధ్య సంబంధాలు ఎంతగానో పెరిగాయని, అనేక రకాలైన పనుల కోసం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్లడం సర్వ సాధారణమైపోయిందని, అందువల్ల ఆంగ్లం అంతర్జాతీయ భాషగా ఆమోదం పొందిందన్నారు. అయితే ఆంగ్ల భాష నేర్చుకోవడం అవసరంగా మారిందని, అదే సమ యంలో మన మాతృభాషను నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. సుసంపన్నమైన మన భాషా సాహిత్య సౌందర్యాన్ని అవగాహన చేసుకోవడం, మన భాషను, సంస్కృతినీ కాపాడు కోవడం అందరి భాధ్యత అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఉసా జయంతి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని వికలాంగుల భవనం నందు అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు వేణు ఆధ్వర్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి ఉ సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన ప్రజా పరిరక్షణ సేవాసమి తి వ్యవస్థాపక అధ్యక్షులు హరి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమాల బహుజన మేధావి ప్రత్యామ్నాయ రాజకీయ సిద్ధాంత ప్రతిపాదకుడు ఉప్పు మావూరి సాంబశివరావు ఆశయాలను ప్రజలు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద వర్గాల కోసం జీవిత కాలమంతా చూసి చేశారని నమ్మిన సిద్ధాంతం తో పని చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ముని కుమార్, ఈశ్వర్, మనోహర్, పట్టణ వాసులు పాల్గొన్నారు

# రుణ దరఖాస్తుల పరిశీలన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గత రెండు రోజులుగా బీసీ, కాపు, ఈ బీసీ కార్పొరేషన్ల ద్వారా యోది యువ కుల స్వయం ఉపాధి నిమిత్తం వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి, వారి నుండి వివరాలు సేకరించడం జరిగిందని ఈవో ఆడి దివాకర్ తెలిపారు. మండల పరిధిలోని ఎనిమిది బ్యాంకులకు చెందిన అధికారులు, దరఖాస్తుదారుల నుంచి వివరాలు సేకరించారన్నారు. మండల పరిధిలోని ఎనిమిది బ్యాంకుల ద్వారా సుమారు 63 యూనిట్ల కొరకు 317 మంది యువతీ, యువకులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తుదారుల అర్హత మేరకు ఎంపికైన వారికి సంబంధిత బ్యాంకు రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

పరిగి మేజర్ న్యూస్: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి మృతి చెందిన ఘటన పరిగి మండలం బీచ్చిగానిపల్లి గొల్లపల్లి మధ్య శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. రోద్దం మండలం బూదిపల్లికి చెందిన ఉప్పర రమేష్ (43) ఎలక్ట్రికల్ పనుల నిమిత్తం ముగించుకొని స్వగ్రామానికి వెళ్ళుతుండగా బిచ్చిగానిపల్లి - మధ్య మలుపు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉపాధి హామీ పథకం ద్వారా గుంతలు తీసారు. ఆ గుంతలో పడిపోయాడు.



ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు . మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అలాగే కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పరిగి ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి : ఎస్టియు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించి కార్యాచరణ ప్రకటించాలని ఎస్టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని తెలి పారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 8 మాసాలు కావస్తున్నా పిఆర్సి , మధ్యం తరభృతి, పెండింగ్ డీఏలు, బకాయిల చెల్లింపు లపై ప్రకటన లేకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులకు నిరాశ కలిగించిందని తెలిపారు. ఒకవైపు నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ జీతభత్యాలు పెరగాల్సిన అవసరం ఉందని కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు పిఆర్సి కమిషన్ నియమించి, వెంటనే 30 శాతం మధ్యంతరభృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డి ఎ లను ప్రకటించి, బకాయిలను విడతలవారీగా చెల్లించేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించి కార్యాచరణ ప్రకటిం చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పై భౌతిక దాడులు జరుగుతున్న ప్రస్తుత



తరుణంలో ఉద్యోగుల రక్షణార్థం చట్టసభల్లో చర్చ జరిగి ప్రత్యేక చట్టాన్ని రూపొందిం చాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాఫ్ లను, ఆన్లైన్ పను లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. మొదటగా ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు విద్యార్థులు నృత్యాలతో అలరింప చేశారు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు అనంతరం వాటర్ షెడ్ కమిటీ ఎమ్మెల్యే కందికుంట ను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్, జిల్లా కౌన్సిలర్ రమణ నాయక్, మురళి, సందీప్, రహీం, షఫీ,వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 10 పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

## - ఎండ తీవ్రతను బట్టి జిల్లాలో ఒంటిపూట బడులు నిర్వహించాలి - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఒంటి పూట బడులు ప్రారంభించాలని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని, పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో ని కలిసి సమస్యలను తెలియజేసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సత్యసాయి జిల్లాలో ఫిబ్రవరి మాసం నుంచే ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నది, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఒంటిపూట బడులు నిర్వహించాలని డిఈఓ ని కోరారు. రేపు నెల మార్చి 17వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఇప్పటికే గుర్తించారు .ఆ కేంద్రాల లో మౌలిక వసతులు కల్పించాలనీ గత విద్యా సంవత్సరం పరీక్షల సమయంలో కొన్ని ప్రాంతాలలో విద్యార్థులు బెంచీలు లేక కింద కూర్చొని పరీక్ష రాసిన సంఘటనలు చాలా ఉన్నాయని తెలిపారు, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ప్రతి రూముల్లోనూ వెలుతురకు అనుగుణంగా లైట్లు కిటికీలు బాగా ఉండేటట్టు చూసుకోవాలన్నారు. ప్రతి రూమ్ లోనూ వాటర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో ప్రైవేట్ ,ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయి వారితో మాట్లాడి ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్ ఒక నర్స్ లేదా డాక్టర్ను అప్పటికప్పుడు శాస్త్ర చికిత్స చేయడానికి



అవసరమైనటువంటి విధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కోరారు. పరీక్షల సమయంలో హాల్ టికెట్ ఉన్న ప్రతి విద్యార్థికి గ్రామీణ పట్టణ ప్రాంతాలకు పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏవో నాగరాజ, రామకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే ప్రభుత్వానికి ఒంటిపూట బడులు జిల్లాలో ఎండ తీవ్రతను ఎక్కువగా ఉన్నాయని నివేదిక పంపుతామన్నారు, అదేవిధంగా గతంలో జరిగినటువంటి సంఘటనలు ఈ విద్యా సంవత్సరం పరీక్షలలో పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరికి బెంచీలు పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు ఉండే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఈరోజే ఆర్టీసీ వారితో మాట్లాడి పరీక్షల సమయంలో హాల్ టికెట్ ను ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లి కార్జున ,మహేష్ నాయక్,బన్నీ,కిరణ్, బాను ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ అనుబంద సంఘాల

## రాష్ట్ర అత్యవసర కార్యవర్గ సమావేశం జయప్రదం చేయండి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణం నందు, నేడు జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఈఎఫ్ అనుబంధం సంఘాల కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని హిందూపురం పట్టణంలోని ఎన్జీవో హెూమ్ నందు శుక్రవారం ఎం ఈ ఎఫ్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్ మాట్లాడుతూ అనంతపురం నందు నేడు జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీపురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్గీకరణ అమలుకై మరియు జరుగుతున్న పరిణామాలపై ముఖ్య కార్యకర్తల అత్యవసర కార్యవర్గ సమావేశాన్ని బల్లా కన్వెన్షన్ హాల్, గుత్తి రోడ్డు, మార్కెట్ యార్డ్ దగ్గర, అనంతపురం టౌన్ నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాకు సంబందించిన ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్, ఎం ఎస్ పి జిల్లా,రాష్ట్ర, జాతీయ నాయకులు హాజరు కావాలని కోరారు. అలాగే ఈ సమావేశానికి వచ్చే ప్రతి ఒక్కరు డ్రెస్ కోడ్ ను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, గౌరవ సలహాదారులు ఓబులేసు, ఎంఈఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్, లాయర్ గోపాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పురస్కరించుకొని మేలాపురం తెలుగు తల్లి విగ్రహం కూడలిలో (ఎంజెఎఫ్ ) మాదిగ జర్నలిస్టు ఫోరమ్ శ్రీ సత్య సాయి జిల్లా కన్వీనర్ ఎం నాగరాజు ఆధ్వర్యంలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలుగు తల్లిని స్మరించుకుంటూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృ భాష తల్లి ప్రేమలా స్వచ్ఛమైనదని, చిన్నారుల నవ్వులా అచ్చమైనది, అమృతం వలె తియ్యనైనది అందమైన మన మాతృభాష అని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అమ్మ భాషను మరిచిపోకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శంకర్, కళ్యాణ్, ఉదయం సేవా సంస్థ అధ్యక్షులు మల్లికార్జున, పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో అశోక్ నగర్ మెయిన్ రోడ్డుకు మోక్షం..

**- గత 10సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న పనులు**

**- ఎమ్మెల్యే చొరవతో 11మీటర్ల వెడల్పుతో రోడ్డు పనులు ప్రారంభం**

**- ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు, టీడీపీ నాయకులు**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : పదేళ్లుగా నెలకొన్న రోడ్డు సమస్య.. ఎంత మందికి చెప్పినా ప్రయోజనం లేదు.. స్థానికులే కాకుండా నిత్యం వేలాదిగా తిరిగే వాహనదారుల ఇబ్బందులు.. ఇలాంటి సమస్యకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించారు. నగరంలోని అశోక్ నగర్ బ్రిడ్జి నుంచి హౌసింగ్ బోర్డు వెళ్లే మార్గంలో పదేళ్లుగా రోడ్డు సమస్య ఉంది. వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం జరగలేదు. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం పేరుతో నేరుగా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అశోక్ నగర్ రోడ్డు సమస్య ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, స్థానికులు వెళ్లి సమస్యను వివరించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చూశారు. 11 మీటర్లు వెడల్పుతో రోడ్డు పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయి. మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ టిడిపి నాయకులతో కలిసి నేడు పనులను పరిశీలించారు. మరికొన్ని రోజుల్లో పనులు కూడా పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అశోక్ నగర్, హరిహర నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు సమస్యకు పరిష్కారం చూపారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ షాకీర్, డిఈ సుభాష్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, డివిజన్ అధ్యక్షుడు సరిపూటి శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్ బి కె నారాయణస్వామి, సిరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.





## ఐదేళ్లు గడుస్తున్నా హీరేహాళ్, పులకుర్తి ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు పూర్తయ్యేదెన్నడు..?

**విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంతోనే అంటున్నా విద్యార్థుల తల్లిదండ్రులు - కూటమి ప్రభుత్వంలోనైనా ముందుకు సాగేనా?**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పులకుర్తి హీరేహాళ్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు అర్ధాంతరంగా ఐదేళ్లుగా ఆగిపోయాయి. 2020 - 2021 నాడు నేడు కింద 5 అదనపు గదుల నిర్మాణాలకు మరుగుదొడ్లకు, ఇతర సామాగ్రికే సంబంధించిన భవనాలు రూ. 70 లక్షల మేర మంజూరయ్యాయి. హీరేహాళ్ ఉన్నత పాఠశాల కు గత రూ. 1.60 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. పాఠశాలలో 1200 మంది విద్యను అభ్యసిస్తున్నారు.అయితే కేవలం 24 గదులు మాత్రమే ఉండడంతో, అందులోనే వంట సామాగ్రి, స్టాఫ్ రూమ్, ఇతర గదులు ఉన్నాయి. గత ఐదేళ్లుగా బేస్మెంట్ కే పరిమితమైంది. పులకుర్తి పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు దాదాపుగా 170 మంది వరకు విద్యను అభ్యాసిసున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు గదులు లేక అగచాట్లు తప్పడం లేదు. పాఠశాల ఆవరణంలోనే చెట్ల కింద విద్యాభ్యాసం ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. గదుల కొరతతో తీవ్ర ఇబ్బందులకు కింద కూర్చుంటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత పాఠశాల భవన నిర్మాణాలు గత ఐదు సంవత్సరాలుగా ఇలాగే బేస్మెంట్ దశలో ఉంటే విద్యార్థులు కింద కూర్చుని విద్యను అభ్యసించాల్సిన దుస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా పనులు ప్రారంభిస్తారని ఆశతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల నిర్లక్ష్యం వీడి పాఠశాల భవన నిర్మాణాలు పూర్తి చెయ్యాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ విషయమై హెచ్ఎం మరియమ్మ ను అడగగా ఈ తతంగమంతా వాస్తవమేనని, త్వరలోనే పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామన్నారు.